


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 06-11-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 50 పేజీలు : 8 వెల : 1 రూపాయి



# స్కూళ్లు, ఆస్పత్రుల్లో మెరుగైన పరిస్థితులు కల్పిస్తాం



- నవంబర్ 14 నుంచి నాడు-నేడు
- 45 వేల స్కూళ్లను బాగుచేస్తాం
- మూడు దశల్లో పాఠశాలల నవీకరణ
- వచ్చే ఏడాదినుంచి ఆంగ్ల మాధ్యమం
- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అమరావతి: స్కూళ్లు, ఆస్పత్రుల్లో నాడునేడు కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. నాడు నేడు కార్యక్రమంతో స్కూళ్లు, ఆస్పత్రుల్లో మెరుగైన పరిస్థితులు కల్పిస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. దాదాపు 45 వేల స్కూళ్లను ఈ కార్యక్రమం కింద బాగుచేస్తున్నామని ఆయన వెల్లడించారు. తర్వాత దశలో జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, పాలిటెక్నిక్ కాలేజీలు, ఐటీఐలు, గురుకుల పాఠశాలలు, హాస్టళ్లను కూడా బాగుచేస్తామని తెలిపారు.

ప్రతి పాఠశాలలో టాయిలెట్స్, కాంపౌండ్‌వాల్, ఫర్నీచర్, ఫ్యాన్లు, బ్లాక్‌బోర్డ్స్ పెయింటింగ్, ఫినిషింగ్.. ఇలా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూళ్లలో 9 రకాల పనులు చేపడుతున్నామని సీఎం చెప్పారు. ప్రతి స్కూల్లో చేపట్టాల్సిన పనులపై చెక్‌లిస్ట్ ఉండాలని ఆయన సూచించారు. సమీక్షా కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, ఆళ్లనాని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**హైస్కూల్ నుంచి జూనియర్ కాలేజీగా అప్‌గ్రేడ్..**

నవంబర్ 14 నుంచి నాడు-నేడు కార్యక్రమం ప్రారంభమవుతుందని సీఎం జగన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీలను భాగస్వామ్యం చేస్తామని అన్నారు. వచ్చే ఏడాది నుంచి స్కూళ్లలో 1 నుంచి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఆపై వచ్చే ఏడాది 9వ తరగతిలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడతామని అన్నారు. స్కూళ్లు ప్రారంభం కాగానే యూనిఫామ్స్, బూట్లు, పుస్తకాలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు.

మండలంలోని మంచి హైస్కూల్‌ను జూనియర్ కాలేజీగా అప్‌గ్రేడ్ చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. అవసరమైన పాఠ్య ప్రణాళిక, విద్యార్థుల సంఖ్యకు తరువాయి 2లో..



## బాబు విధానాలు నచ్చకే టీడీపీని తిరస్కరించారు

- భవన నిర్మాణ కార్మికులకు రూ.50 వేలు ఎలా ఇస్తాం
- రెండు మెట్లు దిగే వైసీపీలో చేరాను
- పవన్ వ్యాఖ్యల్లో అర్థం లేదు
- మంత్రి బొత్స సత్యనారాయణ

అమరావతి: చంద్రబాబు విధానాలు నచ్చకే ప్రజలు తిరస్కరించారని, అలాంటిది టీడీపీ పథకాలు తామెందుకు కొనసాగిస్తామని మంత్రి బొత్స వ్యాఖ్యానించారు. చంద్రబాబు చెప్పిన బంగారు బాతు రాజధాని ఎక్కడ? అని ఆయన ప్రశ్నించారు. రాజధాని లేక పోవడాన్ని సుజనా తమపై నెట్టాలను కుంటున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు భాష అదుపులో పెట్టుకోవాలని బొత్స సూచించారు. తాము చాలా తెలివైన వాళ్లమని, బాబు ఉచ్చులో పడమని తెలిపారు. ప్రస్తుతం తరువాయి 2లో..

:: ఆర్టీసీ సమ్మె ::

## కేంద్రం అనుమతి తప్పనిసరి

- ఆర్టీసీ ప్రైవేటీకరణ రాష్ట్ర ప్రభుత్వ ఇష్ట ప్రకారం కాదు
- సమ్మెకు మద్దతుగా 7న పెన్‌డౌన్
- ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ అశ్వద్ధామ రెడ్డి

హైదరాబాద్: ఆర్టీసీ సమ్మెపై హైకోర్టులో ఎలాంటి తీర్పు వచ్చినా సుప్రీంకోర్టుకు వెళ్తామని సీఎం కేసీఆర్ బెదిరిస్తున్నారని, కార్మికులను భయబ్రాంతులకు గురిచేయడాన్ని తాము ఖండిస్తున్నామని జేఏసీ కన్వీనర్ అశ్వత్థామరెడ్డి అన్నారు. మంగళవారం జేఏసీ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 'చర్చల ద్వారా కార్మికుల సమస్యలను పరిష్కరించాలి. ప్రైవేటీకరణ రాష్ట్ర ప్రభుత్వ ఇష్టం ప్రకారం చేసేది కాదు. 31శాతం కేంద్ర వాటా ఉంది. సంస్థను తరువాయి 2లో..

## దేశవ్యాప్తంగా 169 ప్రాంతాల్లో సీబీఐ దాడులు




న్యూఢిల్లీ: బ్యాంకులను మోసం చేసిన కేసుల్లో సీబీఐ మంగళవారంనాడు దేశవ్యాప్తంగా దాడులు నిర్వహించింది. 15 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. రూ.7,000 కోట్ల మేరకు 35 బ్యాంకులను మోసం చేసిన కేసుల్లో సీబీఐ ఈ దాడులు జరిపినట్టు ఆ సంస్థ వర్గాల సమాచారం. ఆంధ్రప్రదేశ్, ఛండీగఢ్, ఢిల్లీ, గుజరాత్, హర్యానా, కర్ణాటక. కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, దాద్రా అండ్ నగర్ హవేలీ సహా మొత్తం 169 ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నట్టు తెలుస్తోంది.

## మందాకిని బొగ్గు క్షేత్రాన్ని ఏపీ జెన్‌కోకు కేటాయించాలి

ప్రధాని మోదీకి సీఎం జగన్ లేఖ



అమరావతి: ఒడిశా రాష్ట్రంలో గల తాల్చేరులోని మందాకిని బొగ్గు క్షేత్రాన్ని ఏపీ జెన్‌కో థర్మల్ ప్లాంట్‌కు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎం జగన్ ప్రధాని నరేంద్ర మోదీకి మంగళవారం లేఖ రాశారు. రాష్ట్ర విభజన తర్వాత బొగ్గు నిల్వల్లో కనీస వాటాను కూడా ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వలేదని ప్రధానికి వివరించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బొగ్గు మీదే ఎక్కువగా ఆధారపడుతున్నామని లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. లేఖలోని అంశాలు: రాష్ట్రంలోని ఏపీ జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాల సామర్థ్యం 5010 మెగావాట్లు. మహానది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్, సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్‌ల నుంచి బొగ్గు సరఫరా కోసం ఒప్పందాలున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీ జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాల అవసరాలకు సరిపడా బొగ్గు, సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్ నుంచే సరఫరా అయ్యేది. రాష్ట్ర విభజన తర్వాత సింగరేణి కోల్ కాలరీస్‌ను తెలంగాణకు కేటాయించారు. కనీసం బొగ్గు నిల్వల్లో వాటాను కూడా ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వలేదు. ఇతర రాష్ట్రాల నుంచే తరువాయి 2లో..




## విజయారెడ్డికి కన్నీటి వీడ్కోలు



హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ చెరుకూరి విజయారెడ్డి అంత్యక్రియలు నాగోల్ శ్మశాన వాటికలో పూర్తయాయి. విజయారెడ్డి అంతిమయాత్రలో రెవెన్యూశాఖ ఉద్యోగులు, స్థానికులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం నాగోల్ శ్మశాన వాటికలో విజయారెడ్డి భౌతికకాయానికి భర్త సుభాష్‌రెడ్డి దహన సంస్కారాలు నిర్వహించి.. అంత్యక్రియలు పూర్తి చేశారు. అబ్దుల్లాపూర్ మెట్ తహసీ ల్దార్ కార్యాలయంలోనే విజయా రెడ్డిని కూర సురేశ్ అనే రైతు పెట్రోల్ పోసి.. తరువాయి 2లో..

**విజయారెడ్డి డ్రైవర్ మృతి**

తహసీల్దార్ విజయారెడ్డి డ్రైవర్ గురునాథం కంచన్‌బాగ్‌లోని అపోలో డీఆర్డీవో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నేడు మృతి చెందాడు. నిన్న సురేష్ అనే వ్యక్తి అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ విజయారెడ్డిపై పెట్రోల్ పోసి తరువాయి 2లో..

జోష్‌మీద జనసేన

## మార్పే మన లక్ష్యం

151 మంది ఉంటే ఏంటి..? జనసేనకు ఒక్క ఎమ్మెల్యే చాలు

జనసేన అధినేత పవన్ కళ్యాణ్



గాజువాక : విశాఖ సిటీలో నిర్వహించిన లాంగ్ మార్చ్ విజయవంతం కావడంతో జనసేన జోష్ మీదుంది. వైజాగ్‌లో ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్.. మంగళవారం గాజువాక నాయకులు, జనసైనికులతో సమావేశమయ్యారు. విశాఖ జిల్లా జనసైనికులతో మాట్లాడిన పవన్ కళ్యాణ్.. సామాన్యుడి కోసమే పార్టీని పెట్టానన్నారు. మన బలమే మన బలహీన కాకూడదని హితవు పలికారు. మార్పు అనేదే తన అంతిమ లక్ష్యం అన్నారు.

పార్టీలను నడుపుతున్న వారిలో.. అంచెలంచెలుగా ఎదిగిన వారు కొందరైతే.. సీఎం కొడుకుగా ఉన్నవారు కొందరని జగన్‌ను ఉద్దేశించి పవన్ వ్యాఖ్యానించారు. జనసేన పార్టీ సామాన్యుడికి గొంతుకనిస్తుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. సమాజ హితాన్ని కోరుకునే వ్యక్తుల సమూహం వచ్చే వరకు జనసేన ఎదుగుదల మెల్లగానే ఉంటుందన్నారు.

గాజువాక ఓటమి పట్ల స్పందించిన పవన్ కళ్యాణ్.. గాజువాకలో ఓడినట్లు అనిపించ లేదన్నారు. నాకు ప్రయాణమే తెలుసు, నా పనిని నేను సక్రమంగా నిర్వహించడమే ముఖ్యమన్నారు. తాను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానన్నారు.

జగన్ వేల కోట్ల కుంభకోణాలు చేసినప్పటికీ డిఫెండ్ చేసుకుంటుంటే.. మనవాళ్లు నా కోసం గొంతు కూడా ఎత్తలేక పోతున్నారన్నారు. జగన్‌కు వ్యాపారాలు లేవా? అని ప్రశ్నించారు. వ్యాపారాలు లేని రాజకీయ నాయకులను వేళ్ల మీద లెక్క బెట్టొచ్చన్న పవన్.. నేను వంద కోట్లు సంపాదించాలంటే.. సినిమాలు తరువాయి 2లో..

# కాకినాడను ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దుతా



కాకినాడః నగర నిర్మాణానికి ఒక ప్రత్యేకత వుందని, దీనిని మరింతగా ప్రణాళికా బద్ధంగా తీర్చిద్దడానికి శాయశక్తులా కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖామాత్యులు కురసాల కన్నబాబు వెల్లడించారు. మంగళవారం మంత్రి స్థానిక శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి నగరంలో స్మార్ట్ సిటి నిధులతో నిర్మించిన స్మార్ట్ సిటీ భవనంతో పాటు జన్మభూమి పార్క్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కన్నబాబు మాట్లాడుతూ పెన్షనర్స్ పేరడైజ్ గా కాకినాడ నగరానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, అలాంటి ప్రశాంత నగరం కాకినాడలో స్మార్ట్ సిటి లాంటి భవనం నిర్మించుకోవడం శుభపరిణామమన్నారు. 2020 వరకు స్మార్ సిటీ నిధులు వినియోగించుకొనే సౌలభ్యం ఉందన్నారు. అనంతరం 5 సంవత్సరాలు స్మార్ట్ సిటీ నిధులతో నిర్వహణ పనులు జరుగుతాయన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న కాకినాడ నగరం జనాభా కూడా పెరుగుతున్న నేపథ్యంలో 2050 నాటికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం అర్బన్ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాలకి కూడా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కోస్తా తీరంలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు తలమానికమైన కాకినాడ మరింత వేగంగా అభివృద్ధి పర్చుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. జిల్లాతో పాటు రాష్ట్రానికి ప్రధాన సమస్య అయిన మంచినీటి సమస్యను అధిగమించడానికి వాటర్ గ్రిడ్ పథకం అమలు చేయడానికి రంగం సిద్ధమైందన్నారు. ఈ పనులను తొలిదశ లో ఆక్వా రంగం వలన భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయన్న అంశాలను దృష్టిలో పెట్టుకొని తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పనులు చేపట్టడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో వుందని మంత్రి వివరించారు. కాకినాడలో నిర్మించిన స్మార్ట్ సిటీ భవనాన్ని వైయస్ఆర్ స్మార్ట్ సిటీ భవనంగా నామకరణ చేసే విధంగా ప్రతిపాదనలు చేస్తామన్నారు. దీనిని కాకినాడ నగరపాలక సంస్థ ఆమోదంతో త్వరలో ప్రకటించడం జరుగుతుందని మంత్రి కన్నబాబు పేర్కొన్నారు. అదే విధంగా కాకినాడ నగరాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్ది, స్థానికుల జీవన ప్రమాణాలు పెంచే విధంగా చర్యలు తీసుకొంటున్నామన్నారు. ఇందులో భాగంగా పార్కులను అభివృద్ధి పరుస్తున్నామన్నారు. కాకినాడ సిటీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ సిటీభవనం అన్ని ప్రత్యేకతలు ఉండే విధంగా నిర్మించడం జరిగిందన్నారు. ఈ భవనాన్ని 5.4 కోట్ల రూపాయలతో నిర్మించడం జరుగుతుందని, అదే విధంగా భానుగుడి లోని జన్మభూమి పార్క్ ను రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. స్మార్ట్ సిటీ భవనంలో కమాండ్ కంట్రోల్ రూంతో పాటు 676 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మేనేజింగ్ డైరెక్టర్ ఛాంబర్, కాన్ఫరెన్స్ హాలు, వెయిటింగ్ లాంజ్, స్మార్ట్ రూమ్ లతో పాటు చీఫ్ ఇంజనీరు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, 48 మంది సిబ్బంది క్యాబిన్లు, డైనింగ్ హాలు, స్మార్ట్ రూంలు ఇందులో వున్నాయన్నారు. అదే విధంగా భానుగుడి వద్ద జన్మభూమి పార్క్ లో పూర్తి అహ్లాదకర వాతావరణంలో పార్క్ ను తీర్చిదిద్దడం జరిగిందని యంఎల్ఏ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్మార్ట్ సిటీ నిధులతో కాకినాడ నగర పారిశుధ్య పనులకు గాను ఒక కారిఫెటర్ ( లారీ ట్రాక్), రెండు ఇఎక్స్-20 మిని క్రైన్స్, ఒక జేసిబి మరియు 15 ఫాగింగ్ దోమల నిర్మూలన యంత్రాలను మంత్రి కన్నబాబు మరియు సిటీ శాసన సభ్యులుద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించి, శానిటేషన్ సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కె.రమేష్, కార్పొరేటర్లు ఎన్.సుజాత, లక్ష్మి ప్రసన్న, జి.వెంకట సత్యవతి, సిహెచ్.ప్రసాద్ మాస్టారు, వి.రాంబాబు, సి.రాంబాబు, జి.దానమ్మ, ఎస్.లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పరిష్కారం కావాలి

## ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్య రాజ్




శ్రీకాకుళం: స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలపై నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలని ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్య రాజ్ జిల్లా అధికారులను కోరారు. విజయనగరంలోని ఆనంద గజపతి కళా క్షేత్రంలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల అధికారులతో స్పందన అర్జీలపై శిక్షణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్య రాజ్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో వచ్చిన స్పందన అర్జీలు నాణ్యమైన పరిష్కారం కావాలని, స్వీకరించిన అర్జీపై విచారణ చేయాలని సూచించారు. అర్హతలను పరిశీలించి, వాటిపై సమాచారం అర్జీదారునికి తెలియజేయాలన్నారు. డిసెంబరు నెల నుండి స్పందన అర్జీలపై కాల్ సెంటర్ ద్వారా ప్రజల స్పందనను కోరడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్జీదారులు తమ సమస్యలు పరిష్కారం అయ్యాయనే సంతృప్తి చెందాలన్నారు. అర్జీదారుల నుండి వినతులను చిరునవ్వుతో స్వీకరించి, పరిష్కారం చూపినపుడే ప్రజల సంతృప్తిస్థాయిని పెంచగలమని చెప్పారు.

పురపాలక శాఖ కమీషనర్ విజయ కుమార్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పడిన తరువాత వచ్చిన దరఖాస్తులపై వెంటనే విచారణ చేసి పరిష్కరించవచ్చని సూచించారు.

డిఐజి పాలరాజు మాట్లాడుతూ 40 వేల అర్జీలు పోలీసు స్పందన కార్యక్రమంలో ఇప్పటి వరకు అందాయన్నారు. స్పందన కొరకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని, 4 వేల కేసులు కుటుంబ సలహాల ద్వారా పరిష్కారం చేసామని పేర్కొన్నారు. 30 శాతం ఎఫ్ఐఆర్ అవుతున్నాయని తెలిపారు. అధికారుల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని, గ్రామానికి వెళ్లి విధిగా విచారణ చేయాలని వివరించారు.

పౌర సరఫరాల శాఖ సంచాలకులు అరుణ్ బాబు మాట్లాడుతూ గ్రామ, వార్డులలో రేషన్ కార్డులకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అవి ఇ.కె.వై.సిలో ఉండాలని, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయపన్ను కట్టినవారు, కార్లు కలిగి ఉన్నవారు, భూములు కలిగి ఉన్నవారు తదితరులు తెల్ల రేషన్ కార్డు పొందుటకు అనర్హులని ఆయన స్పష్టం చేసారు.

6 అంచెల విధానంలో ఆన్ లైన్ లో దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని, అవసరం మేరకు సంబంధిత అధికారులకు పరిశీలనకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలోను పరిశీలన చేయడం జరుగుతుందని అన్నారు.

రాజా బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 14 రకాల పింఛన్లు మంజూరుచేయడం జరుగుతుందని, 53 లక్షల మందికి పింఛన్లను పంపిణీచేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు రూ. 1450 కోట్లు వెచ్చించడం జరుగుతుందని అన్నారు.

సిసిఎల్ఏ స్పందన విభాగం అధికారి వెట్రి సెల్వి రెవెన్యూ అంశాలపై తెలియజేస్తూ ఇప్పటివరకు 2,21,116 రెవెన్యూ సంబంధిత అర్జీలు స్పందనలో అందాయన్నారు. వీటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో విజయనగరం జిల్లా కలెక్టర్ హరి జవహర్, శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు, ఎస్పీలు ఆర్.ఎన్. అమ్మి రెడ్డి,రాజ కుమారి, విజయనగరం జె సి-2 ఆర్.కూర్మనాథ్, వివిధ శాఖల అధికారులు హరికృష్ణ, బి.ఆర్.అంబేద్కర్, జిల్లా అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పద్య భాగంలో విపరీతమైన పోటీ పెరుగుతున్న తరుణం

నర్సీపట్నం : విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే జిల్లా స్థాయి బాలల ప్రతిభా పాటవ పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని పిఆర్టియు మండల కార్యదర్శి రమేష్ తెలిపారు. 14 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో మంగళవారం సుమతి, వేమన పద్యాలపై పోటీలు ఏర్పాటు చేశారు. మూడో తరగతి లోపు సబ్ జూనియర్స్, ఏడో తరగతి లోపు జూనియర్, పదో తరగతిలోపు సీనియర్ విభాగాలను విడదీసి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జడ్జిలుగా బి.రమణవర, ఎస్.సుబ్రహ్మణ్యంలు వ్యవహరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో అప్పారావు, ఇతర పాఠశాలల నుంచి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సుమారు ఏడు మండలాల నుంచి 350మంది విద్యార్థినీ విద్యార్థులు కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందన్నారు. విశేష స్పందన లభిస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. పోటీల్లో పాల్గొనేందుకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందన్నారు. పద్యాలపై విద్యార్థినీ విద్యార్థులకు పట్టుసాధించేందుకు గత 13 సంవత్సరాలుగా పిఆర్టియు కృషి చేస్తుందన్నారు.

# విపరీతంగా తరలిస్తున్న గంజాయి

- సమాచారం లేనిదే కట్టడి చేయలేక పోతున్న ఎక్సైజు
- ప్రతి రోజు సుమారు 750 కేజీల గంజాయి పట్టివేత



నర్సీపట్నం : విపరీతమైపోతున్న గంజాయి రవాణా తో నర్సీపట్నం లోని ఎక్సైజ్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అప్రమత్తం అయినప్పటికీ గంజాయి రవాణా అరికట్టడం సాధ్యం కాలేకపోతోంది. కేవలం ముందస్తు సమాచారం ఉంటేనే టాస్క్‌ఫోర్సు, ఎక్సైజు పోలీసులు పట్టుకున్నారు తప్ప వీరు ప్రత్యేకంగా పట్టుకుంటే మరింతగా గంజాయి దొరికేదని పలువురు అంటున్నారు. గంజాయి రవాణా చేసేందుకు స్మగ్లర్లు ఎత్తుకు పై ఎత్తులు వేస్తుంటే..దానిని ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు చిత్తు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నిన్న పైకి ఫ్లైవుడ్ మాదిరిగా పైకి భ్రమింపజేసి, లోన ఒక పెట్టె మాదిరిగా చేసి దానిలో గంజాయి ప్యాకెట్‌లను వేసి తరలిస్తున్న వ్యాన్‌ను ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ సంఘటన జరిగి 24 గంటలు గడవక ముందే అరటి గెలల మాటున లారీలో తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నారు. ఈ రోజు ఉదయం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు రోజు వారీ మాదిరిగానే నర్సీపట్నం మండలం డిగ్రీ కాలేజీ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో అరటి గెలలతో వెళ్తున్న లారీని చూసి, అనుమానంతో తనిఖీ చేసిన అధికారులకు బస్తాలతో తరలిస్తున్న గంజాయి కనిపించింది. దీంతో లారీని స్థానిక ఎక్సైజ్ స్టేషన్ వద్దకు తీసుకెళ్లి లారీలో ఉన్న 29 మూటల గంజాయిని దించి, తూకం వేయగా 725 కిలోలు వచ్చింది. దీని విలువ సుమారుగా రూ.35 లక్షల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.లారీని సీజ్ చేశారు

# వాలంటరీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

## ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు

నాతవరం : మండలంలో ఎనిమిది గ్రామ పంచాయతీల వాలంటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని నాతవరం ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరరావు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చమ్మచింత, మాధవనగరం, గొలుగొండపేట, నాతవరం, పి.జగ్గంపేట, ఎస్‌బి.పట్నం, మన్యపురట్ల పంచాయతీలలో మొత్తం 16 గ్రామ వాలంటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. చమ్మచింత, మాధవనగరం పంచాయతీ పరిధిలో ఆరు ఎస్టీ కులానికి చెందిన మహిళలు పురుషులు. ఆరు వాలంటీర్లు పోస్టు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. అలాగే గొలుగొండపేట పంచాయతీలో ఒక బిసి ఏ కులానికి చెందిన గ్రామ వాలంటరీ పోస్ట్ ఖాళీగా ఉందన్నారు. మండల కేంద్రమైన నాతవరం పంచాయతీ పరిధిలో ఓసి 2, బిసి6 1, ఎస్సీ 1 గ్రామ వాలంటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అలాగే పి.జగ్గంపేట పంచాయతీ పరిధిలో 2 ఎస్‌బి.పట్నం, మన్యపురట్ల పంచాయతీ పరిధిలో ఒక్కొక్క ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన గ్రామ వాలంటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు.

### విత్‌డ్రా ఫారాలు జెరాక్స్ తీసుకొని రమ్మనడం సరికాదు

నర్సీపట్నం : నర్సీపట్నం ఆంధ్రాబ్యాంక్‌లో విత్ డ్రా ఫారాలు జెరాక్స్ తీసుకొని రమ్మనడం సరికాదని ఆంధ్రబ్యాంకు ఖాతాదారులు నవర దారేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం బ్యాంకు మేనేజర్‌కు ఆయన వినతిపత్రాన్ని సమర్పించారు. బ్యాంకులో లేకపోతే బ్యాంకు సిబ్బంది వాటిని సమకూర్చాల్సన అవసరం ఎంతైనా ఉందన్నారు.

మొదటి పేజీ తరువాయి

# స్కూళ్లు, ఆస్పత్రుల్లో మెరుగైన పరిస్థితులు కల్పిస్తా

తగినట్లుగా టీచర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు.

**జనవరిలో పోస్టుల భర్తీకి క్యాలెండర్..**

నాడు-నేడు కార్యక్రమం కింద ఆస్పత్రులను బాగుచేస్తున్నామని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. సబ్‌సెంటర్లు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా, జిల్లా ఆస్పత్రులు, బోధనాస్పత్రులను బాగుచేస్తామని చెప్పారు. ఆస్పత్రుల్లో మందుల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. 510 రకాలకు పైగా మందులు ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంటాయని చెప్పారు. డిసెంబర్ 15 నుంచి మందులు అదుబాటులో ఉంటాయని వెల్లడించారు. నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో నాణ్యతా ప్రమాణాలు ఉండాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా ప్రమాణాలు పెరగాలని సీఎం అన్నారు. వచ్చే మే నాటికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, నర్సు పోస్టుల భర్తీ చేపడతామని స్పష్టం చేశారు. జనవరిలో పోస్టుల భర్తీకి క్యాలెండర్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారు.

***మూడు దశల్లో పాఠశాలల నవీకరణ***

ప్రకాశం జిల్లాలో నవంబరు 14న నాడు- నేడు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని విద్యాశాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. పాఠశాలల నవీకరణ మూడు దశల్లో కొనసాగుతుందని పేర్కొన్నారు. మంగళవారమిక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ... మొదటి దశలో భాగంగా 15 వేల పాఠశాలలను మెరుగుపరుస్తామని తెలిపారు. అదే విధంగా వచ్చే ఏడాది 1 నుంచి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడతామని పేర్కొన్నారు. ఆ తర్వాత ఏడాది నుంచి 9, ఆ తదుపరి 10వ తరగతుల్లో కూడా ఇంగ్లీష్ మీడియం ప్రవేపెట్టనున్నట్లు వెల్లడించారు.

వాటిని జూనియర్ కాలేజీలుగా గత ప్రభుత్వం పాఠశాలలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసింది. కానీ మేము ఇప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు నియోజకవర్గంలో 160 స్కూళ్లను బాగు చేస్తున్నాం. అదే విధంగా మండలంలో 500 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేస్తాం. పాఠశాలల్లో ఫ్యాన్లు, బ్లాక్‌బోర్డులు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం అని మంత్రి సురేష్ స్పష్టం చేశారు.

# బాబు విధానాలు నచ్చకే టీడీపీని తిరస్కరించారు

రాజధాని టెంపరరీ అడ్రస్ ఇక్కడ అని నిపుణుల కమిటీ చెప్పాక అన్ని విషయాలు వెల్లడిస్తామని బొత్సం స్పష్టం చేశారు. అసలు పనులు మొదలైతేనే కదా ఆగిపోవడానికి అని ఆయన వ్యాఖ్యానించారు. సంక్షోభాన్ని అవకాశంగా మలచుకోవడం చంద్రబాబు ఫార్ములా అని చెప్పారు. ఇప్పుడు ఇసుక విషయంలోనూ అదే చేస్తున్నారని, ఇసుకను ఎమ్మెల్యేలకు చంద్రబాబు ఏటీఎంలా ఇచ్చారని విమర్శించారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి రూ. 50 వేలు ఎలా ఇస్తామని, గతంలో ఎవరైనా ఇచ్చారా? అని , అది సాధ్యమేనా? అని బొత్స ప్రశ్నించారు. పరిపాలనలో భాగంగానే సీఎస్‌ను బదిలీ చేశామని, జీతం తగ్గిస్తే తప్పు, ఎక్కడైనా అదే జీతం కదా? అని బొత్స వ్యాఖ్యానించారు.

**రెండు మెట్లు దిగే వైసీపీలో చేరాను**

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ చేసిన వ్యాఖ్యల ఆగ్రహం వ్యక్తం చేస్తూ నా ఇంటిలోని పెళ్లికి పవన్ వస్తే కాపులు అందరూ నాకే ఓటు వేస్తారా? అంటూ ఎదురు ప్రశ్నించారు. అలా వేస్తే పవన్ ఎందుకు ఓడారో, తాను ఎందుకు ఓడిపోయానో చెప్పాలని అన్నారు. తాను రెండు మెట్లు దిగూ వైసీపీలో చేరానని ఆ రోజే చెప్పానని బొత్స గుర్తు చేశారు. గత ప్రభుత్వంతో మూడేళ్లు కలిసి ఉన్న పవన్ ఒక్కసారైనా గొంతెత్తి మాట్లాడారా? అని నిలదీశారు. 25 ఏళ్ల పాటు ఎదురుచూస్తా అని చెబుతూ 25 నెలలకు ఒకసారి బయటకి వస్తున్నాడని బొత్స ఎద్దేవా చేశారు.

# కేంద్రం అనుమతి తప్పనిసరి

మార్చాలంటే కేంద్రం అనుమతి తప్పనిసరిగా ఉండాలి. లేకపోతే ఎలాంటి మార్పు చేయలేరు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్ణయం తీసుకోవాలి. చట్టం ద్వారా కార్మికులకు రక్షణ ఉంటుంది. ఎవరూ భయపడవద్దు. ఏ ఒక్క కార్మికుడు జాయిన్ అవ్వడం లేదు. జాయిన్ అయిన వారు వెనక్కి వస్తున్నారు' అని అన్నారు. భైన్సాలో తాత్కాలిక ఉద్యోగులు డీఎంపై దాడి చేయడాన్ని జేఏసీ నేతలు ఖండించారు. ఇంతమంది కార్మికులు చనిపోతే ప్రభుత్వం తరపున కనీసం సానుభూతి చెప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మానవతా ద ృక్పథంతో తాము ఈ ఘటనను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి అనుచరుడు ఒకరు సిబ్బందిని తీసుకొని వెళ్ళి డిపో వద్ద దింపడం సిగ్గు చేటని విమర్శించారు. సమ్మెకు మద్దతుగా 7న పెన్‌డౌన్ చేస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థి సంఘాలతో మాట్లాడుతామని, చలో ట్యాంక్ బండ్ విజయవంతం చేయమని కోరతామని జేఏసీ నేతలు వెల్లడించారు.

# మందాకిని బొగ్గు క్షేత్రాన్ని ఏపీ జెన్‌కోకు కేటాయించాలి

వచ్చే బొగ్గు మీదే ఎక్కువగా ఆధారపడుతున్నాం. దీనివల్ల రాష్ట్ర విద్యుత్ రంగంలో భరోసా లేకుండా పోయింది. ఇరవై నాలుగు గంటల నిరంతర విద్యుత్ సరఫరాకు ఈ పరిస్థితి తీవ్ర అవరోధంగా మారింది. పొరుగున ఉన్న ఒడిశా రాష్ట్రంలో అపారమైన బొగ్గు నిక్షేపాలున్నాయి. ఐబీ వ్యాలీ, మరియు తాల్చేరు క్షేత్రాల్లో భారీగా బొగ్గు నిల్వలున్నాయి. ఒడిశా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, చత్తీస్‌ఘడ్, తెలంగాణాలు బొగ్గు సంపద ఉన్న రాష్ట్రాలు. వాణిజ్య అవసరాల కోసం మధ్యప్రదేశ్‌లో ఒకటి, చత్తీస్‌ఘడ్‌లో ఒక గనిని ఏపీఎండీసీ కి కేటాయించారు. ప్రతీ గని నుంచి 5ఎంఎంటీఏలు తీసుకోవచ్చని చెప్పారు. కానీ ఈ గనుల నుంచి బొగ్గు వెలికితీయడానికి నిర్వహణా వ్యయం చాలా అధికంగా ఉంది. కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ బొగ్గు గనుల చట్టం2015 ప్రకారం ట్రాంచీ6ను ఏపీజెన్‌కో వినియోగం కోసం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. పై అంశాన్ని పరిగణలోకి తీసుకుని బొగ్గు మంత్రిత్వశాఖకు ఏపీజెన్‌కో దరఖాస్తు చేసుకుంది. మార్చి 2020 నాటికి ఏపీ జెన్‌కో తన థర్మల్ కేంద్రాల ద్వారా మరో 1600 మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పాదనకు సిద్ధమవుతోంది. ఈ అదనపు విద్యుత్ తయారీకోసం ఏటా 7.5 ఎంఎంటీఏల బొగ్గు నిల్వలు అవసరం ఉంది. అంతేకాక ప్రస్తుతం ఎదుర్కొంటున్న బొగ్గు కొరతను నివారించడానికి, బొగ్గు ఒప్పందాల ప్రకారం మరింత బొగ్గును సరఫరాచేయాల్సి ఉంది. మందానికిని ఎ కోల్ బ్లాక్, తాల్చేరు కోల్‌ఫీల్డ్, అంగుల్ బొగ్గు క్షేత్రాలను వెంటనే కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మందాకిని కోల్ బ్లాక్ ను ఏపీజెన్ కోకు కేటాయించాలని కోరుతున్నాం. కేంద్ర బొగ్గుశాఖ ప్రకటించిన విధంగా ఛత్తీస్‌గఢ్, ఒడిశాల్లో ఏడాదికి కనీసం 50 ఎంఎంటీఏ బొగ్గును ఏపీఎండీసీ, ఏపీ జెన్‌కోకు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు.

# మార్పే మన లక్ష్యం

చేస్తే వస్తాయన్నారు. డబ్బులు సంపాదించాలంటే.. మన ప్రత్యర్థులు సంతకాలు పెట్టాలి. అవకతవకలు, అక్రమాలతో కంపెనీలు పెట్టి డబ్బులు సంపాదించారు. కానీ నాకు ఆ ఖర్మ పట్టలేదన్నారు. రాజకీయ నాయకులంతా వ్యాపారాలు చేసుకుంటున్నప్పుడు.. తాను సినిమాలు చేస్తే తప్పేంటన్నారు.

తనను విమర్శించే నాయకులు చేసే వ్యాపారాలను బయటపెట్టాలని జనసైనికులకు సూచించారు. పిరికితనం వద్దు, ధైర్యంగా నిలబడండన్నారు. 151 మంది ఎమ్మెల్యేలు ఉంటే ఏంటి..? 175 మంది ఎమ్మెల్యేలు ఉంటే ఏంటి..? జనసేనకు ఒక్క ఎమ్మెల్యే చాలన్నారు. కేసులు ఉన్న మీరే తెగించి సమాజంలో తిరుగుతున్నప్పుడు.. ఆశయాలున్న మేం తిరిగితే తప్పేంటన్నారు. 151 మంది ఎమ్మెల్యేలు ఉన్న పార్టీ.. ఒక్క ఎమ్మెల్యే ఉన్న జనసేనతో గొడవ పెట్టుకుంటోంది. ప్రజల్లో బలం ఎవరికి ఉందో ఆలోచించండని పవన్ వ్యాఖ్యానించారు. ఓడిపోయినందుకు కుంగిపోయి.. బాధ పడతానని అనుకుంటున్నారు.

కానీ నేను బలమైన వాణ్ని. ఒక భావజాలాన్ని నమ్మితే.. పర్వతాన్ని ఢీకొట్టే శక్తయినా మీకు వస్తుందని పవన్ తెలిపారు.

# విజయారెడ్డికి కన్నీటి వీడ్కోలు

పట్టపగలే అమానుషంగా సజీవం దహనం చేసిన సంగతి తెలిసిందే. పట్టాదారు పాసుపుస్త కాల్లో తమకు బదులుగా కౌలుదార్ల పేర్లను చేర్చారన్న కోపంతో ఆ వ్యక్తి ఈ దుర్మార్గానికి ఒడిగడ్డాడు. తమ కుటుంబాలకు దక్కాల్సిన భూమిని తమకు దక్కకుండా చేస్తున్నారని కక్షగట్టి ఘాతుకానికి పాల్పడ్డాడు. పక్కా పథకంతో కార్యాలయంలోని తహసీల్దార్ గదిలోకి పెట్రోల్ డబ్బాతో చొరబడ్డ కూర సురేశ్... రెప్పపాటులోనే విజయారెడ్డి ఒంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించేశాడు. అంతే.. అందరూ చూస్తుండగానే తహసీల్దార్ విజయారెడ్డి మంటల్లో చిక్కుకొని సజీవదహనమయ్యారు. ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన కారు డ్రైవర్ గురునాథ్, అటెండర్ చంద్రయ్య తీవ్రంగా గాయపడ్డారు. కంచన్‌బాగ్‌లోని డీఆర్‌డీఎల్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వీరిలో గురునాథ్ మంగళవారం ప్రాణాలు విడిచాడు. విజయారెడ్డికి భర్త సుభాష్‌తోపాటు ఇద్దరు చిన్నపిల్లలు.. అమ్మాయి (10), అబ్బాయి (5) ఉన్నారు. తల్లి మరణంతో పిల్లలు కన్నీరుమున్నీరవుతున్నారు.

# విజయారెడ్డి డ్రైవర్ మృతి

నిప్పంటించి దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. అయితే విజయారెడ్డిని కాపాడే క్రమంలో గురునాథం తీవ్రంగా గాయపడ్డాడు. 80 శాతం కాలిన గాయాలతో నిన్న ఆస్పత్రిలో చేరిన గురునాథం.. చికిత్స పొందుతూ నేడు తుదిశ్వాస విడిచాడు. అతని స్వస్థలం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామం. గురునాథం మృతితో వెలిదండ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## వైయస్సార్ జివిఎంసి అవుట్‌సోర్సింగ్ టెక్నికల్, నాన్ టెక్నికల్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు




విశాఖపట్నం : వైయస్సార్ జివిఎంసి అవుట్సోర్సింగ్ టెక్నికల్, నాన్ టెక్నికల్ వర్కర్ల యూనియన్ కు నూతన సభ్యులు ఎన్నికయ్యారు. మంగళవారం ఉదయం వి.జె.ఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు రొంగలి జగన్నాథం మాట్లాడుతూ సీఎం జగన్ పాలన చూసి ఎందరో కార్మికులు, ప్రజలు పార్టీలో చేరుతున్నారని తెలిపారు.

చంద్రబాబు హయాంలో జివిఎంసిను భ్రష్టు పట్టించారని ఆయన దుయ్యబట్టారు. నూతనంగా ఎన్నికైన ఈ యూనియన్ కు అధ్యక్షుడిగా జి.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా ఆర్.సత్యం, ఉపాధ్యక్షులుగా ఎస్.సన్యాసి అప్పారావు, సిహెచ్. రామకృష్ణ, బి.అప్పల రెడ్డి, జాయింట్ సెక్రటరీగా కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా బి. సత్యం లను ఎన్నుకోవడం జరిగిందని ఈ ఆయన తెలిపారు.

జీవీఎంసీలో ఇప్పటి వరకు ఉన్న ఔట్సోర్సింగ్ కార్మికుల యూనియన్ల లో ఇదే పెద్ద యూనియన్ అని ఆయన పేర్కొన్నారు.

## ప్రేమసమాజం సేవలు ఆదర్శప్రాయం

### ఆడారి తులసీరావు తనయుడు ఆనంద్‌కుమార్



విజయనగరం: విశాఖ జిల్లా వై.యస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, విశాఖడెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు తనయుడు ఆడారి ఆనంద్‌కుమార్ మరియు విజయనగరం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చినశ్రీను) మంగళవారం పట్టణంలోని పూల్‌బాగ్‌లో గల ప్రేమ సమాజాన్ని సందర్శించారు. ప్రేమసమాజం అధ్యక్షులు డా॥ బి.యస్.ఆర్.మూర్తి, ప్రేమసమాజంలో అమలు చేస్తున్న కార్యక్రమాలు వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆనందకుమార్, శ్రీనివాసరావులు వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రేమా సమాజం కార్యక్రమాలుకి తమవంతు సహకారం అందిస్తామన్నారు.అనంతరం ప్రేమసమాజంలో గల వృద్ధాశ్రమాలను పరిశీలించారు. వీరి వెంట విశాఖడెయిరీ పాలకవర్గ సభ్యుడు కాటమయ్య ,విశాఖ జిల్లా వైసిపి నాయకులు, పెద్దింటి అప్పారావు, వలిరెడ్డి శ్రీనివాసుల నాయుడులు పాల్గొన్నారు.

## మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లక్ష్యాని సాధించాలి



మాధవధార: మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మరియు సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారికి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలి అని రవాణా శాఖ కమీషనర్ ఆంజినేయులు తెలియ జేశారు . నగరంలోని మాధవధార లోని ఆర్‌టిఏ కార్యాలయంలో శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్నం జిల్లాల అధికారుల సమీక్షా సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రవాణా శాఖ లోని తనిఖి అధికారుల తనిఖీలను ముమ్మరం చేయాలనీ ప్రత్యేకించి డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ఇతర రహదారి భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కటిన చర్యలు తీసుకోవాలని కమీషనర్ అలానే ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. వైఎస్ఆర్ వాహన మిత్ర పథకానీ సమర్ధ వంతంగా చేసినందుకు జిల్లా అధికారులను ఆభినందించారు. ఈ సమీక్షా సమావేశం లో విశాఖపట్నం ఉప రవాణా కమీషనర్ జిసి రాజ రత్నం, విజయనగరం ఉప రవాణా కమీషనర్ సిహెచ్. శ్రీదేవి మరియు శ్రీకాకుళం ఉప రవాణా కమీషనర్ డా.వి. సుందర్, రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్స్, మరియు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మరియు సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు పాల్గన్నారు .

## సిఐటియు గ్రేటర్ విశాఖ నూతన కమిటీ ఎన్నిక





విశాఖపట్నం : సిఐటియు 11వ గ్రేటర్ విశాఖ నగర మహాసభలు నవంబర్ 3,4 తేదీల్లో రెండు రోజుల పాటు రైల్వే న్యూకాలనీ వద్దగల సుబ్బలక్ష్మి కళ్యాణ మండలంలో ఉత్సాభపూరితంగా జరిగాయి.

ఈ మహాసభల్లో నగరంలోని వివిధ జోన్లు, రంగాలు, యూనియన్లు, స్టీల్‌ప్లాంట్, షిప్ యార్డు, పోర్టు, బిహెచ్ఎఇల్, హెచ్‌పిసిఎల్ తదిర ప్రభుత్వరంగ పరిశ్రమల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న 500మంది కార్మిక నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశాలకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామ హేశ్వరరావు, మున్సిపల్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఉమామహేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ మహాసభల్లో గత మూడు సంవత్సరాల సిఐటియు పోరాటాలు, అనుభవాలు చర్చించడం జరిగింది. అలాగే రాబోవు 3 సంవత్సరాల భవిష్యత్ ప్రణాళిక రూపొందించి, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

నూతన కమిటీ : అధ్యక్షులుగా ఆర్.కె.ఎస్.వి.కుమార్, ప్రధానకార్యదర్శిగా ఎం.జగ్గునాయుడు, కోశాధికారిగా ఎస్.జ్యోతీశ్వరరావు, ఉపాధ్యక్షుగా పి.వెంకటరెడ్డి, వై.టి.దాస్, ఎన్.రామారావు, కె.ఎం.కుమారమంగళం, జి.సుబ్బారావు, వై.రాజు, కార్యదర్శులుగా జె.అయోధ్యారాం, పి.వి.ఎస్.బి.శ్రీనివాసరాజు, బి.జగన్, ఎం.సుబ్బారావు, పి.మణి, ఎం.కామేశ్వరి, జి.అప్పలరాజు, బి.వెంకటరావు, పి.పైడిరాజు, ఒ.అప్పారావు, ఎం.వి.ప్రసాద్, ఎస్.ఇందీవర, డి.అప్పలరాజులతో పాటు 104 మందితో నగర కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

## కుల వివక్షతో దళితుడు దారుణమైన హత్య

### ఫిర్యాదు చేసి నెలరోజులైనా పట్టించుకోని మాకవరపాలెం ఎస్సై

### ఐదుగురు పిల్లలతో సీఐ ఎస్ఐలు ముందు ధర్నాకు దిగిన కుటుంబీకులు దళిత సంఘాలు



నర్సీపట్నం : కేవలం ఉన్నత కుల అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని నెపంతో కొట్టి, చంపి చెరువు బురదలో కప్పేసిన వైనం విశాఖ జిల్లా మాకవరపాలెం మండలం పంచాయతీ మామిడి పాలెం గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబీకుల కథనం ప్రకారం మాకవరపాలెం మండలం తాట పాల పంచాయతీ అప్పన్నదొర పాలెం గ్రామానికి చెందిన ఎత్తుల రాజేంద్ర ప్రసాద్ ఎస్సీ మాదిగ కులస్తులు. మామిడిపల్లి గ్రామానికి చెందిన వెలమ కులస్తులు అయినా కథ కచ్చాల మంగని 10 ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. అప్పటి నుండి పలు సార్లు దాడులు జరిగాయి. 45 రోజుల క్రితం నుండి రాజేంద్ర ప్రసాద్ మామిడిపాలెం వెళ్లి తిరిగి రాకపోవడంతో పలు పర్యాయాలు మాకవరపాలెం ఎస్ఐకి ఫిర్యాదు చేసారు. సోమవారం ఉదయం రోలుగుంట మండలం బలిజ పాలెం గ్రామంలో ఉన్న చెరువులో రాజేంద్ర ప్రసాద్ మృతదేహాన్ని కుటుంబీకులు గుర్తించారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి కి పోస్టుమార్టానికి తీసుకువచ్చిన తర్వాత , పోలీసులు వచ్చాక వారికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. వీరికి దళిత సంఘాల నాయకులు బాసటగా నిలిచారు. జిల్లా డీ హెచ్ పి యస్ సహాయ కార్యదర్శి మూర్తి అప్పల రాజు, అనకాపల్లి నుండి ఎగ్గాడ భాస్కర్ రావు ,ఎమ్మార్పీఎస్ నుండి చిందాడ నూకే శ్వరరావు, కెవిపిఎస్ నుండి చిరంజీవి, కుటుంబ సభ్యులు గ్రామస్తులు మాకవరపాలెం మండలం డీ హెచ్ పి ఎస్ నాయకులు రమేషు రావాడ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.నిందితులతో పాటు మాకవరపాలెం ఎస్ఐ పై కూడా అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వీరంతా డిమాండ్ చేశారు. మృతుని తల్లి భార్య పిల్లలు నరసింహనాయుడు, దీవెన, ఈశ్వరి, తదితరులు తమకు న్యాయం చేయాలని కోరారు



## జర్నలిస్టుల సహకారంతో సమాజ ప్రగతి

### పోర్టు చైర్మన్‌కు మర్యాద పూర్వక సత్కారము



విశాఖపట్నం : సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ప్రశంస నీయమని విశాఖ పోర్టు ట్రస్ట్ చైర్మన్ కె. రామ్మోహనరావు కొనియాడారు. ఇటీవలే చైర్మన్‌గా పదవీబాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్ రావును మంగళవారం వైజాగ్ జర్నలిస్టులు ఫోరమ్ కార్యవర్గం మద్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించింది. ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమానికి విజెఎఫ్ చేపడుతున్న కార్యక్రమాలను చైర్మన్‌కు తెలియజేసారు. దేశంలోనే విశాఖ పోర్టు ట్రస్ట్ సాధించిన ప్రగతి అమోఘమని కొనియాడారు. అందరి సహకారంతోనే విశాఖ పోర్టు ట్రస్ట్ ప్రగతి పధంతో పయనిస్తుందని అందులో జర్నలిస్టుల సహకారం కూడా ఎంతోగానో ఉందని చైర్మన్ ప్రశంసించారు. విజెఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజ్ పట్నాయక్ పలు ప్రగతి పనులు, జర్నలిస్టుల సహకారం విపులంగా తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో విజెఎఫ్ కార్యవర్గ సభ్యులు ఇరోతి ఈశ్వరరావు, ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, వరలక్షీబ, డేవిడ్ రాజు, శేఖర్‌మంత్రి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్ హత్యకు నల్లబ్యాడ్జీలతో నిరసన



గొలుగొండ : సోమవారం తెలంగాణా రాష్ట్రం అబ్దుల్లాపూర్‌మెట్ తహాశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తహాశీల్దార్ విజయారెడ్డి హత్యకు నిరసనగా మంగళవారం గొలుగొండ తహాశీల్దార్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో

కార్యాలయం సిబ్బంది నల్లబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. ఆమె ఆత్మకు శాంతిచేకూరాలని మూడు నిమిషాలు మౌనం పాటించారు.

అనంతరం భోజన విరామ సమయంలో కార్యాలయం బయట సిబ్బందితో కలిసి మౌన దీక్షతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాట్సాప్ కాల్స్‌పై పన్ను..

### - భగ్గుమన్న ప్రజలు

### - లెబనాన్‌లో వాట్సాప్ విప్లవం

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా వాట్సాప్ కాల్స్ దాదాపు ఉచితమనే విషయం తెల్సిందే. అలాంటి వాట్సాప్ కాల్స్ మీద పన్ను విధించాలని లెబనాన్ ప్రభుత్వం గత అక్టోబర్ 17వ తేదీన నిర్ణయించడంతో ప్రజల్లో విప్లవం రాజుకుంది. అదే రోజు రాత్రి లక్షలాది ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు జరిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ముస్లింలు, క్రైస్తవులు, డ్రజ్, అలవైట్స్ సహా మొత్తం 18 జాతుల ప్రజలు వాటిల్లో పాల్గొనడం ఓ విశేషం కాగా, అందరూ జాతీయ జెండాలనే ధరించడం మరో విశేషం.అలా రాజుకున్న ప్రజాందోళన ఆదివారం నాటికి (అక్టోబర్ 20) మరింత తీవ్రమైంది. లక్షలాది మంది ప్రజలు వీధుల్లో కదంతొక్కారు. 2005లో జరిగిన ప్రజా ప్రదర్శన తర్వాత అంతటి భారీ ప్రదర్శనగా దీన్ని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. ప్రదర్శన పర్యవసానంగా వాట్సాప్ కాల్స్‌పై పన్ను విధించాలనే ప్రతిపాదనను విరమించు కుంటు న్నట్లు ఆ మరుసటి రోజు సోమవారం నాడు లెబనాన్ సంకీర్ణ ప్రభుత్వం ప్రకటించింది. దేశంలో నానాటికి పెరిగి పోతున్న అవినీతిని అరికట్టేందుకు ఓ ప్యాకేజీని కూడా ప్రకటించింది. అయినప్పటికీ ప్రజల ప్రదర్శనలు కొనసాగడంతో సున్నీ తెగకు చెందిన ఇస్లాం ప్రధాన మంత్రి సాద్ హారిరి తన పదవికి రాజీనామా చేశారు.ఆయన రాజీనామా పట్ల హర్షం వ్యక్తం చేసిన ప్రజలు అదే పోరాట స్ఫూర్తితో దేశ (క్రైస్తవ) అధ్యక్షుడు మైఖేల్ అవున్, పార్లమెంట్ (షియా) స్పీకర్ నబీ బెర్రీ సహా యావత్ ప్రభుత్వం రాజీనామా చేసే వరకు తమ ఆందోళనను కొనసాగించాలని నిర్ణయించి నేటికి బీరుట్, ట్రిపోలి, ఇతర నగరాల్లో భారీ ఎత్తున ప్రదర్శనలు జరుపుతున్నారు. 1943లో ఫ్రాన్స్ నుంచి స్వాతంత్ర్యం సాధించిన లెబనాన్ భిన్న జాతుల దేశంగా ఆవిర్భవించింది. ప్రధానంగా మెజారిటీ లైన ముస్లింలలో నాలుగు జాతులు, ఆ తర్వాత స్థానంలో ఉన్న క్రైస్తవుల్లోని ఏడు జాతులు సహా మొత్తం 18 జాతుల ప్రజలు ఉన్నారు. దాంతో వారి మధ్య వైషమ్యాలు పెరిగాయి. ఫలితంగా 1970 నుంచి 1990 వరకు దేశంలో అంతర్యుద్ధం కొనసాగింది. జాతుల మధ్య పదవుల పంపకాలతో నాటి అంతర్యు ద్ధానికి తెరపడింది. ఆ ఒప్పందం మేరకు లెబనాన్‌లో మెజారిటీలైన సున్నీలకు ప్రధాని పదవిని, క్రైస్తవులకు దేశాధ్యక్ష పదవిని, షియా ముస్లింలకు పార్లమెంట్ స్పీకర్, డ్రజ్ జాతీయులకు డిప్యూటీ స్పీకర్, ఇతర జాతుల వారికి ఇతర పదవులను రిజర్వ్ చేశారు.ఏ జాతి నాయకులు, తమ జాతి ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తూ రావడం వల్ల ప్రభుత్వంలో సమన్వయం కొరవడి అభివద్ధి కుంటుపడింది. ప్రభుత్వంలో అవినీతి కూడా విపరీతంగా పెరిగిపోయింది. ఈ అవినీతికి వ్యతిరేకంగా వాట్సాప్‌లో ప్రచారం పెరిగింది. కాల్స్ ఉచితం అవడంతో ప్రజల మధ్య అవినీతికి వ్యతిరేకంగా ఐక్యత పెరిగింది. వాట్సాప్ కాల్స్‌పై పన్ను విధించడం ద్వారా ప్రజా వ్యతిరేకతను అణచి వేయాలని ప్రభుత్వం భావించింది. అదే ప్రజాగ్రహానికి కారణమై వారిని విప్లవం దిశగా నడిపిస్తోంది.

## జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ విజేత రోహిత్



విశాఖ సిటీ: దుబాయ్ లో జరిగిన జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ 2019 ప్రపంచ ఫైనల్లో భారత్ కు చెందిన సువ్వాడ రోహిత్ విజేతగా నిలిచారు. ఈ ప్రపంచ ఫైనల్లో పాల్గొనడానికి 14 దేశాల నుండి సుమారు 36 మంది పోటీదారులు పాల్గొన్నారు. పోటీలో ఎంతమంది ఉన్నప్పటికీ, తనకంటే గట్టి పోటీ ఇచ్చినప్పటికీ సువ్వాడ రోహిత్ చివరి వరకు ఆత్మస్థైర్యం తో తన లక్ష్యాన్ని సాధించేందుకు ముందుకు సాగారు.ఫైనల్ లో విజేతగా నిలిచి భారత దేశానికి అంతర్జాయంగా మరింత ఖ్యాతిని తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా సువ్వాడ రోహిత్ మాట్లాడుతూ ఏప్రిల్ 27 న కేరళ (కాలికట్) లో జరిగిన జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ 2019 ఇండియా ఫైనల్లో ఆంధ్రప్రదేశ్ కు ప్రాతినిధ్యం వహించానని చెప్పారు.

భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి 60 మంది పోటీదారులు పాల్గొన్నారని పేర్కొన్నారు. గొప్ప పోటీలో తన ప్రతిభ ద్వారా జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ 2019 ఇండియా గొప్ప పోటిలా తన ప్రతిభ ద్వారా జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ 2019 ఇండియా విజేత స్థానం సాధించడం జరిగిందన్నారు. అలాగే దుబాయ్ లో జరిగిన జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ 2019 ప్రపంచ ఫైనల్ లో భారతకు ప్రాతినిధ్యం వహించే అవకాశం తనకు లభించిందని తెలిపారు. గట్టి పోటీ ఉన్నప్పటికీ తాను జెడబ్ల్యూ మారియట్ హోటల్ దుబాయ్‌లో విజేత స్థానాన్ని పొందానని వెల్లడించారు. భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం పట్ల చాలా గర్వపడుతున్నట్లు చెప్పారు. ఇది నిజంగా భారీ పోటీ అని తెలిపారు. ఈ పోటీలో భారతదేశానికి ప్రపంచంలో గొప్ప స్థానం పొందడానికి తన అద్భుతమైన ప్రతిభను కనబరిచానని పేర్కొన్నారు. ఈ పోటీలో భారతదేశానికి ఈ గొప్ప అవార్డు లభించినందుకు చాలా గర్వపడుతున్నానని చెప్పారు. జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ అనేది ఫ్యాషన్ రన్వే సంస్థ నిర్వహించిన ప్రదర్శన అన్నారు. ప్రతిభావంతులైన ప్రతి వ్యక్తిలో దాగిన సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించడానికి , ప్రదర్శించడానికి గొప్ప దశలో నిరూపించడానికి ఈ ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. తన 13 ఏళ్ళ వయసులో అంతర్జాతీయ పోటీలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాలని విజయవంతమైన కలలు కన్నానని చెప్పారు. నేడు తన కల సాకారం అయిందన్నారు. భారతదేశానికి మంచి పేరుని తీసుకురావడానికి తన శాయ శక్తుల కృషి చేశానని తెలిపారు. కఠోర శిక్షణ కూడా తీసుకున్నట్లు పేర్కొన్నారు. విజయమే లక్ష్యంగా తన విశ్వాసాన్ని పెంచుకుంటూ వెళ్లానని అన్నారు. క్లిష్ట పరిస్థితుల ను అధిగమించానని చెప్పారు. జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ 2019 లో తన ప్రతిభను ప్రదర్శించడానికి తనకు గొప్ప వేదిక లభించిందని అన్నారు. ఆ పోటీలో తనను ఎవరూ ఓడించలేని గొప్ప ప్రదర్శన ఇచ్చానని వెల్లడించారు. ఇప్పుడు దుబాయ్ లో జూనియర్ మోడల్ ఇంటర్నేషనల్ 2019 ప్రపంచ ముగింపు విజేతగా నిలిచానని తెలిపారు. తాను మధ్యతరగతి కుటుంబానికి చెందినవాడిని చెప్పారు. అయినప్పటికీ తన తల్లిదండ్రులు తనకు ఇచ్చిన ప్రోత్సాహం తనను ఈ స్థాయికి తీసుకు వచ్చిందని అన్నారు. ఈ పోటీలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం తన అదృష్టం గా భావిస్తున్నట్లు చెప్పారు.

# విజయభాను సంపాదకీయం

## పొగ 'బారిన' మంచు

పాలనా వ్యవస్థ ఎంత మొద్దుబారిపోయి ఉన్నదో తెలువడానికి దేశ రాజధాని ఢిల్లీలో నెలకొన్న కాలుష్యమే ఉదాహరణ. చలికాలం వచ్చిందంటే చాలు అక్టోబర్ నుంచి నాలుగు నెలలపాటు పొగ మంచుతో జనం ఉక్కిరిబిక్కిరి అయిపోతుంటారు. దీపావళి సమయంలో గాలి మరింత ధూళి కణాలతో నిండిపోయి ఉంటుంది. వీధిలోనే కాదు, ఇంటిలో ఉన్నా కాలుష్యం నుంచి తప్పించుకోలేని దుస్థితి. ప్రతి ఏటా ఇదే ప్రమాదకర పరిస్థితి. ఢిల్లీలో కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటించవలసి వచ్చింది. ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. సరిబేసి నెంబరు వాహన పద్ధతిని మళ్ళా ప్రవేశపెట్టింది. చెత్త తగులబెట్టడం, ఇండ్లు కూలగొట్టడం లేదా నిర్మించడం ద్వారా కాలుష్యం, దుమ్ము చెలరేగకుండా చర్య లు తీసుకోవాలని, పరిశ్రమల కాలుష్యం వెలువడకుండా నివారించాలని పర్యావరణ కాలుష్య నియంత్రణ సంస్థ సూచించింది. ప్రజలు ఇంటిలో పెట్టుకోవడానికి గాలి శుద్ధి యంత్రాలను, ముఖానికి తగిలించుకునే మాస్కులను కొనుక్కుంటుండటంతో వీటి పేర కోట్లాది రూపాయల వ్యాపారం సాగుతున్నది. ఢిల్లీ పరిస్థితి ఇంత ప్రమాదకరంగా ఉంటే ఇప్పుడు తీరిగ్గా- కేంద్రం ఢిల్లీ, హర్యానా, పంజాబ్ రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నదట! రోజువారీ సమీక్షలు సాగిస్తున్నదట! ఇప్పటికి కొన్నేండ్లుగా ఢిల్లీ కాలుష్యం సమస్యను ఎదుర్కొంటున్న విషయం కేంద్రానికి తెలువదా? ఎక్కడో మారుమూల ప్రాంతంలో కూడా కాదు, రాజధానిలో స్వయంగా అనుభవిస్తున్నదే. ఢిల్లీ పరిస్థితి విషమించి విదేశీ దౌత్యవేత్తలు కూడా సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చించుకుంటున్నారు. చలికాలం వచ్చి, దీపావళి పొగ కమ్మితే తప్ప కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేలుకోవా! కేంద్రం, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాలు శాంతిభద్రతలు తదితర అంశాల్లో తమకే అధికారాలు ఉండాలంటూ గొడవపడి సుప్రీంకోర్టుకు ఎక్కిన విషయం గుర్తుండే ఉంటుంది. అధికారాల కోసం ఇంత వెంపర్లాడే ప్రభుత్వాలకు దేశ రాజధానిలోనే ఇం త ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుంటే మాత్రం పట్టదు. ఢిల్లీలో కాలుష్యం అనగానే పం జాబ్, హర్యానా రాష్ట్రాల్లో పొలాల్లోని దంట్లు కాలబెడుతున్నారని, పక్క రాష్ట్రాల రైతుల మీదికి నెట్టివేయడం సాధారణమైపోయింది. ఈసారి ఢిల్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మరో అడుగు ముందుకువేశారు. తమ ఆరోగ్యం దెబ్బతింటున్నదని, అందువల్ల మీ రాష్ట్రాల్లో రైతులు దంట్లు తగులబెట్టకుండా చూడాలని పంజాబ్, హర్యా నా ముఖ్యమంత్రులకు ఉత్తరాలు రాయాలని ఆయన బడి పిల్లలకు సూచించారు. ఒక బాధ్యతాయుత ముఖ్యమంత్రి స్థానంలో ఉండి పొరు గు రాష్ట్రాలతో చర్చించలేరా? దీనిని కూడా రాజ కీయ కోణంలో చూడాలా? వాతావరణ కాలుష్యం సరిపోలేదని ఇక పిల్లల మనసులను కలుషితం చేస్తున్నారా! ఢిల్లీలో కాలుష్యానికి పొరుగు రాష్ట్రాల పొలాల్లో దంట్లు కాలబెట్టడం కొంత వర కు కారణం కావచ్చు. కానీ ఆ ఒక్క చర్యే కాలుష్యాన్నంతా పుట్టించడం లేదు. ఢిల్లీలోనే భరించలేనంత కాలుష్యం పుట్టుకొస్తున్నది. దానిని నివారించడం ఢిల్లీ ప్రభుత్వ చేతుల్లోనే ఉన్నది. అభివృద్ధి విధానాలు, నగరాల్లో జనాభా కేంద్రీకర ణ, పరిశ్రమలు మొదలైన అనేక కారణాలున్నాయి. కొన్ని విధానపరమైనవి అయితే మరికొన్ని పరిపాలనాపరమైనవి. కేంద్ర రాష్ట్రాలు తలుచుకుంటే సాధ్యమయ్యేవే. కానీ ఏండ్లు గడుస్తున్నా ప్రజగగ్గోలు పెట్టినప్పుడల్లా హడావుడి చేయడమే తప్ప పక్కా వ్యూహంతో వ్యహరించడమే లేదు. కేంద్ర ప్రభుత్వం భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ గతేడాది అక్టోబర్‌లో విడుదల చేసిన వివరాల ప్రకారం ఢిల్లీ రాజధాని ప్రాంతంలో కాలుష్యానికి ప్రధాన కారకాలు వాహనాలు, పరిశ్రమలు. ఇప్పటికీ సీఎన్‌జీ వాహనాలకు తగినన్ని ఫిలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనేలేదు. ఇక వాహనదారులు పెట్రోలు, డీజిల్ వైపు మొగ్గుచూపడంలో ఆశ్చర్యమేముంది. నగరంలోనే అనేక కాలుష్యం వెదజల్లే పరిశ్రమలు చట్టవిరుద్ధంగా నడుస్తున్నాయనే ఆరోపణలున్నాయి. ఇటుక బట్టీలు, ఇతర పరిశ్రమలు కాలుష్యకారక ఇంధనాలను ఉపయోగిస్తున్నాయి. నిర్మాణసంస్థలు దుమ్ము వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవడం లేదు. చెత్త తగులబెట్టడం సాధారణం. ఢిల్లీలో భారీగా జనాభా పెరిగే అవకాశాలున్నాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. జనాభా పెరుగుదలను అరికట్టడానికి అభివృద్ధి వికేంద్రీకరణ విధానాలను అనుసరించడం లేదు. ఒక్క ఢిల్లీలోనే కాదు, దేశంలోని అనేక నగరాలు కాలుష్యంతో నిండిపోయాయి. ప్రపంచంలోని మొదటి పది అత్యంత కాలుష్య నగరాలలో తొమ్మిది మన దేశంలోనే ఉన్నాయి. మొదటి పదిహేడు నగరాల్లో పదమూడు మన దేశంలోనివే. దేశవ్యాప్తంగా పారిశ్రామిక కాలుష్యాన్ని అరికట్టే విధానాన్ని దృఢచిత్తంతో అమలు చేయడమే లేదు. వాస్తవాలు ఈ విధంగా ఉంటే ఎక్కడో దూరంగా ఉన్న రైతులను కాలుష్యానికి బాధ్యులను చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. దేశ ప్రజలకు స్వచ్ఛభారత్ పిలుపునిచ్చిన కేంద్ర ప్రభుత్వం కనీసం ఢిల్లీని చక్కదిద్దుతే బాగుండేది.

## పవన్ సినిమాలు వదిలిపెట్టినా డైలాగ్‌లు వదల్లేదు

### - ఇసుక సమస్య 15 రోజుల్లో పరిష్కారం - పవన్‌పై మంత్రి కన్నబాబు ఆగ్రహం



కాకినాడ: అధికారం చేపట్టిన కేవలం ఐదు నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలు అమలు చేసిన తమ ప్రభుత్వాన్ని చూసి ఒర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని వ్యవసాయ మంత్రి కన్నబాబు విమర్శించారు. ప్రభుత్వం ఇసుకను దాచిపెట్టి కృతిమ కొరత సృష్టించినట్లు అవగహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. భారీ వర్షాలు, వరదలు వల్ల ఇసుక తీయడం సాధ్యం కాలేదని, రాష్ట్రంలో కొంత ఇసుక కొరత ఉందన్న విషయం వాస్తవమని మంత్రి వివరించారు. ఇసుక సమస్యను అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష పార్టీ గుంటనక్కలా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. టీడీపీ కష్టాల్లో ఉన్నప్పుడల్లా జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ బయటకు వస్తారని విమర్శలు గుప్పించారు.

**ఇసుక సమస్యకు 15 రోజుల్లో పరిష్కారం..**

కన్నబాబు మంగళవారం కాకినాడలో మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశాఖలో లాంగ్ మార్చ్ పేరుతో పవన్ షో చేశారు. ఒక్క అడుగు కూడా నడవకుండా వాహనంపై ఊరేగారు. పక్కన టీడీపీ నేతలు అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడికి పెట్టుకుని మాట్లాడారు. ఇసుక దోపిడి చేసిన వారికి పక్కన పెట్టుకుని మాట్లాడారు. అక్కడున్న నాయకులంతా గతంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని దారి మళ్లించిన వారే. అయ్యన్నపాత్రుడు కుమారుడు చిరంజీవిపై ఎన్నో విమర్శలు చేశారు. పవన్ కల్యాణ్ గతంలో ఏరోజైనా భవన నిర్మాణ కార్మికుల సమస్యల మీద గళం ఎత్తారా?. భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ నిధి కోసం గతంలో ఛలో కాకినాడ చేపట్టినప్పుడు పవన్ కల్యాణ్ వారికి ఎందుకు వారికి మద్దతు ఇవ్వలేదు?. ఇసుక సమస్య మరో 15 రోజుల్లో పరిష్కారం కానుంది. ఈ విషయం తెలిసి కూడా డ్రామాలు ఆడుతున్నారు. ప్రభుత్వం ఏర్పడి కేవలం 5 నెలలే అయింది. కానీ నెల తిరగక ముందు నుంచే చంద్రబాబు, ఆయన పార్టనర్ పవన్ ప్రభుత్వాన్ని తిట్టడం మొదలు పెట్టారు. పవన్ కల్యాణ్ సినిమాలు వదిలిపెట్టినా డైలాగ్‌లు వదలడం లేదు. అదే విధంగా డ్రామాలు చేస్తున్నారు. ఈ డ్రామాలన్నీ ప్రజలు గమనిస్తున్నారు.

**సీఎం జగన్‌ని చూసి సంస్కారం నేర్చుకోండి..**

ఈ తరహా డ్రామాలు చంద్రబాబు డైరెక్షన్‌లో చేస్తే, వెంటనే వాటిని విడిచి పెట్టండి. ఎందుకంటే సినిమాల్లో మాదిరిగా నటిస్తూ డైలాగ్‌లు కొడితే ఓట్లు పడవు. జగన్‌ని చూసి సంస్కారం నేర్చుకోవాలి. 151 స్థానాలు, 22 ఎంపీ సీట్లు గెల్చినా ఎంత ఒదిగి ఉంటున్నారో చూడండి. ప్రభుత్వంలో తప్పులు ఉంటే చెప్పండి. పవన్ కల్యాణ్ 2 లక్షల పుస్తకాలు చదివానంటున్నారు. వాటిలో ఎక్కడైనా వరదల్లో ఇసుక ఎలా తీయాలని ఉంటే చెప్పండి. వెంటనే ప్రయత్నిస్తాము. ఒక్క ఎమ్మెల్యే గెలిస్తేనే ఈ విధంగా వ్యవహరిస్తే ఎలా?. జనసేనకు చెందిన ఒక్క ఎమ్మెల్యే కూడా ఇటీవల ప్రభుత్వ సంక్షేమ పథకాలను అభినందిస్తూ పాలాభిషేకం చేశారు. కూల్చివేతలతో మొదలైన ప్రభుత్వం కూలిపోతుందని పవన్ అన్నారు. మరి అక్రమ కట్టడాలు కూల్చవద్దా?. నిజం చెప్పాలంటే చంద్రబాబు నివాసం ఉంటున్న అక్రమ కట్టడాన్ని కూలుస్తారని పవన్ భయం. రెండున్నర కిలోమీటర్ల నడకను లాంగ్ మార్చ్‌గా చెబితే, 3648 కి.మీ నడిచిన వైఎస్ జగన్ యాత్రను ఏమనాలి?.

**టీడీపీ అభ్యర్థిని ఓడించడానికి చంద్రబాబు ప్రయత్నం.,**

పవన్ స్థిరంగా నిలబడి ఎక్కడైనా కనీసం ఒక్క నిమిషం అయినా మాట్లాడగలుగుతాడా? ఆయన ఊపులు, అరుపులకు ఎవరూ భయపడరు. ఎన్నికలకు రెండు రోజుల ముందు కరప వచ్చిన పవన్.. నన్ను ఇష్టం వచ్చినట్లు తిట్టారు. నన్ను తరిమి తరిమి కొట్టమని పిలుపునిచ్చారు. కానీ నన్ను 10 వేల ఓట్లతో ప్రజలు గెలిపించారు. మరి ఎవరిని రెండు చోట్ల ప్రజలు తరిమి తరిమి కొట్టారో అందరికి తెలుసు. 2014లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి 44 వేల ఓట్లు సాధించాను. ఆ తర్వాత 2019లో జగన్ గారు టికెట్ ఇచ్చి గెలిపించారు.

మంత్రిగా అవకాశం ఇచ్చారు. ఆ విధంగా నేను ఎప్పటికీ తీర్చుకోలేని రుణగ్రస్తుడిని చేశారు. నేను మంత్రిగా తొలిసారి మీడియా ముందుకు వచ్చినప్పుడు కూడా చిరంజీవిని గుర్తు చేశాను. ఆయనే తనకు రాజకీయ జీవితం ఇచ్చారని చెప్పాను. నేనూ, పవన్ కల్యాణ్ ఒకేసారి 2008లో రాజకీయాల్లోకి వచ్చాం. కానీ ఏనాడైనా పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి వచ్చాక చిరంజీవి గురించి మాట్లాడారా? గాజువాకలో పవన్‌ను గెలిపించేందుకు, స్వయంగా టీడీపీ అభ్యర్థిని ఓడించడానికి చంద్రబాబు ప్రయత్నించలేదా?. అదే విధంగా మంగళగిరిలో లోకేష్‌కు పోటీగా పవన్ కల్యాణ్ తన అభ్యర్థిని నిలబెట్టలేదు. ఈ రాజకీయాలన్నీ ఎవరికీ తెలియవా? అని అన్నారు.

## 30 లక్షల మంది ఉపాధి కోల్పోయారు.. రూ.50 వేలు ఇవ్వాలి: నారా లోకేష్



రాజమండ్రి: కొత్త ఇసుక విధానం వల్ల ట్రాక్టర్ ఇసుక రూ.4 వేలకు పెరిగిందని మాజీ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఇసుక కొరత వల్ల 30 లక్షల మంది ఉపాధి కోల్పోయారని ఆయన తెలిపారు. ఇసుక కొరతపై ప్రశ్నిస్తే ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఎదురుదాడి చేస్తోందని మండిపడ్డారు. భవన నిర్మాణ కార్మికులకు రూ. 50 వేలు ఇవ్వాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని నారా లోకేష్ సూచించారు.

## దుబాయ్ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి

అబుదాబి : దుబాయ్‌లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో భారత సంతతికి చెందిన ఓ మహిళ తీవ్రంగా గాయపడగా. నాలుగేళ్ల చిన్నారి అక్కడిక్కడే తనువు చాలించింది. ఈ విషాద ఘటన దుబాయ్‌కు 35 కి.మీ దూరంలో ఉన్న జెబెల్ అలీ ప్రాంతంలో చోటుచేసుకుంది. వివరాలు...యూఏఈలోని ఓ పాఠశాలలో చదువుతున్న తన కూతురుని తీసుకు రావడానికి మహిళ ద్విచక్ర వాహనంపై వెళ్లారు. ఈ క్రమంలో.. కారులో అధిక వేగంతో దుసుకొస్తున్న ఓ ఆఫ్రికన్ మహిళ వీరిని ఢీకొట్టింది. తన వాహనాన్ని రివర్స్ చేసే క్రమంలో ప్రమాదానికి కారణమైంది. ఈ ఘటనలో తల్లీకూతుళ్లు ఇద్దరు కిందపడిపోగా..పక్కనే ఆగి ఉన్న కారుకు, ఎదురుగా వస్తున్న మరో కారుకు మధ్యలో పడి నుజ్జునుజ్జు అయ్యారు. ఈ ఘటనలో నాలుగేళ్ల చిన్నారి అక్కడికక్కడే మరణించగా, తల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ ప్రమాదంలో ఆగి ఉన్న మరో మూడు వాహనాలు సైతం దెబ్బతిన్నాయి. మరోవైపు షార్జాలోని మువీలా ప్రాంతంలో కొడుకు చేతిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహిళ మృతి చెందారు. వివరాలు..17 ఏళ్ల బాలుడు కారును పార్క్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు బ్రేక్ అనుకొని యాక్సిలేటర్‌ను లాగడంతో సమీపంలో ఉన్న తల్లిని ఢీ కొట్టాడు.

## కవి సమయం

### 'విజయ రహస్యం'

కాలం, ఖర్మం కలిసి రాలేదంటూ
జాతక చక్రం అనుకూలంగా లేదంటూ
జీవితంలో ప్రగతి సాధించలేకపోవుటకు
నెపాన్ని ఇతరులపై నెట్టేసి
నిమ్మకు నీరెత్తినట్లు హాయిగా
కూర్చునే వారు అధమాధములు
విజయం సాధించుటకు
తగిన మూల రహస్యం, సూత్రం
తమలోనే వున్నదని గ్రహించి
పట్టుదల, దీక్ష తపనలతో
క్రమబద్ధమైన ప్రణాళికతో
ధైర్యే సాహసే లక్ష్మీ అంటూ
ముందుకు సాగిన వారు ఉత్తములు
అనితర సాధ్యమైన విజయాలు వారికే స్వంతం

...కవితా రచన
సి. ప్రతాప్

## పంచాంగం

మాసం : కార్తీక శుద్ధ : తిథి : దశమి పూర్తి;
ధనిష్ట ఉ. 6.15 వ.మ. 2.21 ల 4.09.

బుధవారం 06-11-2019

**మేషం** : దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు. దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

**వృషభం** : విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఖాదీ, పట్టు, చేనేత, కలంకారీ వస్త్ర వ్యాపారులకు ఆటుపోట్లు తప్పవు. ఉపాధ్యాయులకు ఒత్తిడి, చికా కులు అధికమవుతాయి. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం. ఉద్యోగస్తులకు అధికారుల నుండి ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి.

**మిథునం** : వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయంకృషినే నమ్ముకోవడం మంచిది. ప్రేమికులకు పెద్దల నుండి వ్యతిరేకత, ఇతర్రతా చికాకులు అధికమవుతాయి.

**కర్కాటకం** : మీ సంతానం పరీక్షల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచికేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. బంధువుల మధ్య సయోధ్య నెలకొంటుంది.

**సింహం** : విద్యార్థులకు ఏకాగ్రత వల్ల అభివృద్ధి పొంద గలుగు తారు. కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహించండి. మీ మాటకు సంఘంలోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు.

**కన్య** : స్త్రీలతో సంభాషించునపుడు సంయమనం పాటించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు

**తుల** : కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంతమవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇతర్రతా ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఇతరులకు వాహనం ఇచ్చేటపుడు లౌక్యం పాటించండి.

**వృశ్చికం** : ఎదుటివారి విషయాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. పచారీ, ఫ్యాన్సీ, హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది.

**ధనుస్సు** : కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యులకు చురుకు ధనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. గృహంలో మార్పులు, చేర్పులకై చేయు యత్నాలు ఫలిస్తాయి.

**మకరం** : ఉపాధ్యాయులకు ఒత్తిడి, అక్కౌంట్స్ రంగాల వారికి పనిభారం తప్పవు. స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది. చిన్నతరహా, కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరం.ప్రముఖులను కలుసు కుంటారు.

**కుంభం** : స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవు తాయి. ఉద్యోగస్తుల తొందరపాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్య లెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మర్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు.

**మీనం** : బ్యాంకు వ్యవహారాలు, ప్రయాణాల్లో మెలకువ వహించండి. ఎదుటి వారితో సంభాషించేటపుడు మెలకువ వహించండి. రాజకీయనాయకుల కదలికలపై విద్రోహులు కన్నేసిన విషయం గమనించండి.

## శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

### సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబారుస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపిం చాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహిం చడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్య వంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామ చంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రితరక్షణ వల్ల లభించి నయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరిం పచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవం తుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ-భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమానమైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసిన



వాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

**CHANGE OF NAME**

I, **KOTTA SRIKALA** (Old Name) **W/O KOTTA RAGHU RAM** Residing at D.NO. 7-9-4, MG ROAD, NEAR CLOCK TOWER, VIZIANAGARAM, AP changing my name from KOTTA SRIKALA (OLD Name) to **KOTTA SREEKALA** (New Name) W/O **KOTTA RAGHU RAM** henceforth I am being called as **KOTTA SREEKALA** (New Name) for all purposes

**CHANGE OF NAME**

I, **KOPPISETTI VENKATA VIJAYA LAKSHMI** (Old Name) **W/O** KOPPISETTI SRINIVAS Residing at D.NO. LIG:8, AUTO NAGAR, BHPV POST OFFICE, VISAKHAPATNAM, AP changing my name from KOPPISETTI VENKATA VIJAYA LAKSHMI (OLD Name) to KOPPISETTI VIJAYA LAKSHMI (New Name) W/O KOPPISETTI SRINIVAS henceforth am being called as KOPPISETTI VIJAYA LAKSHMI (New Name) for all purposes.

**CHANGE OF NAME**

I, NAGAYYA SARAMALLA (Old name) S/o. PAPARAO SARAMALLA, R/o. 2-284, Pallapu chamavaram, Routhulapudi Mandal,East Godavari-533446, changing my name from NAGAYYA SARAMALLA (Old name) to NAGU SARAMALLA (NEW NAME), S/O. PAPARAO SARAMALLA, henceforth I am being called as **NAGU SARAMALLA** (NEW NAME) For all purposes.

# ఉత్సాహంగా ముగిసిన అండర్-14 బాలుర కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

చోడవరం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో సోమవారం నిర్వ హించిన అండర్-14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీల ఎంపిక సోమవారం సాయంత్రం వరకు ఉత్సా హంగా సాగింది. చోడ వరం పట్టణ శివారులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో జరిగే ఈ కబడ్డీ పోటీలను స్థానిక ఎమ్మెల్యే సోదరుడు కరణం ధర్మశ్రీ సోదరుడు పప్పల రమణ మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.

అనంతరం కబడ్డీ పోటీలు, క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. పాఠశాల పి.డి, ఎల్.రమేష్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ పోటీలలో స్థానిక ఎం.ఈ.వో పి.అచ్చుతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, వైసిపి చోడవరం టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గ నైజింగ్ శెక్రటరీ ఆళ్ళ శేఖర్, జిల్లాలోని 15 నియోజకవర్గంలోని వివిధ పాఠ శాలలకు చెందిన సుమారుగా 180 మంది విద్యా ఆయా పాఠశాలల పి.ఈ.టి,లు తదితరులు పాల్గొన్నారు.



చోడవరంలో అండర్-14 జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ సోదరుడు రమణమూర్తి

**ఈ నెల 12 నుంచి రాష్ట్రస్థాయి పోటీలు**

జిల్లా స్థాయి పోటీలలో ఎంపికైన విద్యార్ధులకు ఈ నెల 12, 13, 14 తేదీలలో గుంటూరు జిల్లా కొల్లిపర గ్రామంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారని జిల్లా వ్యాయామ సంఘం అధ్యక్షులు సింగంపల్లి అప్పలనాయుడు తెలిపారు.

## బి.కింతాడలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

దేవరాపల్లి : మండలంలోని బోయిల కింతాడ గ్రామంలో మంగళవారం స్వచ్ఛ భరత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రత్యేక అధికారి, మండల వ్యవసాయ అధికారి బి. సంధ్య ఆదే శాలు మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామం లోని పలు చోట్ల డ్రేనేజీలను ప్రొక్లెయిన్ సాయంతో పరిసరాలను శుభ్రపరిచారు. గ్రామం లో పేరుకుపోయిన చెత్త, చెదారాన్ని తొలగించారు.

## బస్సును తప్పించబోయి ప్రమాదానికి గురైన యువకులు



అనంతగిరి : మండలంలోని నాలుగో నెంబర్ పిన్ బెండు వద్ద ఈరోజు ఉదయము విశాఖపట్నం నుంచి కించుమండ వెళ్లే బస్సు మరియు విశాఖ పట్నం నుంచి అరకు వైపు వెళ్లే మోటార్ సైకిల్ పై వెళ్లే ఇద్దరు యువకులు 1,కిరణ్,2, త్రినాథ్, అనే వారు దమకు,గ్రామము దిగువున నాలుగవ నెంబర్ బెండ్ వద్ద బస్సును ఓవర్ టేక్ చేస్తుండగా ప్రమాదవశాత్తు పడిపోయారు, కిరణ్ కు తీవ్ర గాయాలు కావడంతో త్రినాథ్ కు కాలు విరిగి పోవడంతో శృంగవరపుకోట ప్రభుత్వాసుపత్రికి 108 వాహనంలో తరలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## గోవాడ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 8న లక్షతులసి పూజ



గోవాడలో పూజలందుకుంటున్న శ్రీ దేవి, భూదేవి సమేత వెంకటేశ్వరుడు

చోడవరం : మండలంలోని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 8 సాయంత్రం లక్ష తులసి పూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి తిరువెంగళాఛార్యులు తెలిపారు. ఈ నెల 7న కార్తీక శుద్ధ దశమి గురువారం ఉదయం ద్వాదశ సుందరకాండ పారాయణం, అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామికి పంచామృతాభిషేకములు ఉంటాయన్నారు. మరుసటి రోజు శుక్రవారం సాయంత్రం 5 గంటలకు లక్ష తులసి పూజ, రాత్రి 8 గంటలకు మంగళ శాసనాలు,పండితుల ఆశీర్వచనాలు ఉంటాయన్నారు.

ఫ్యాక్టరీ ఎం.డి, వి.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో జరిగే ఈ విశేష పూజా కార్యక్రమాలలో పాల్గొనే వారు 116 రూపాయలు చెల్లించాలని సూచించారు.

ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ వి.సన్యాసినాయుడు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొన దలచిన వారు మరిన్ని వివరాలకు ఆలయ ఇన్‌చార్జిను, అర్చకులను సంప్రదిం చాలని కోరారు.

## పలు వార్డులలో ప్రజాదర్బార్‌కు స్పందన



విశాఖపట్నం: ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో దొండపర్తిలో గల పరదేశమ్మ ఆలయం వద్ద ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. 15, 31, 44వవార్డులో అధిక సంఖ్యలో ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యేకు వినతిపత్రాలు ద్వారా తెలియ జేశారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తే వాటిని పరిష్కరించే పనిచేస్తున్నామన్నారు. 15వవార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, నున్న నాగేంద్ర, ఇరోతి చిన్నకుమార్, లక్ష్మి శివప్రసాద్, పి.వి.రమణారావు, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE JUDICIAL FIRST CLASS MAGISTRATE AT ARUKU AT VISAKHAPATNAM.**
**CC 305/2019**

**Between:**
**Setty Murthy** ...**Complainant**
**And:**
**Thatipudi Saraswathi** ...**Accused**

**NOTICE**

**To**
**THATIPUDI SARASWATHI**
**W/o. T.Ram Prasad,**
**R/o. Ground Floor, Sree Residency,**
**Reddy Veedhi, Near Ramalayam,**
**Butchirajupalem, Visakhapatnam-530027.**

Please take notice that the above named complainant, has instituted the above case against you and the same stands posted to **08-11-2019,** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**B.Prabhakara Rao**
**Advocate**
**Aruku,**
**Visakhapatnam.**

# విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెరగాలి

**- విప్ బూడి ముత్యాల నాయుడు**

**- వేచలంలో జిల్లాస్థాయి వాలీబాల్ ఎంపిక పోటీలు ప్రారంభం**

దేవరాపల్లి : మండలంలోని వేచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వై.యస్.ఆర్.ఎస్.జి.ఎఫ్. జిల్లా స్థాయి వాలీ బాల్ జూనియర్ సెలెక్షన్ పోటీలను మాడుగుల నియోజక వర్గం శాసన సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు ప్రారంభించారు.మంగళవారం ఈ కార్యక్రమానికి విచ్చేసిన శాసన సభ్యులను పూల జల్లుల మధ్య విద్యార్థులందరూ తమ కరతాళధ్వనులతో సభా వేదిక వద్దకు తోడ్కొని వచ్చారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతీ దేవి, బుద్ధుడు, మహాత్మాగాంధీ విగ్రహాలకు శాసన సభ్యులు బూడి ముత్యాల నాయుడు, దేవరాపల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, మండల విద్యాశాఖాధికారి సి.హెచ్.రవీం ద్రబాబు, మాజీ ఎమ్.పి.టి.సి నాగిరెడ్డి శతారి నాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్లె గోవిందరావు అధ్యక్షతన జరిగిన సభను మాడుగుల నియోజకవర్గం శాసన సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బూడి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, విద్యార్థిని చదువుతో పాటు క్రీడలు పట్ల ఆసక్తి పెరగాలన్నారు. దీనికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. ఈ క్రీడలు పోటీలను నిర్వహించడానికి సహకరించిన వేచలం గ్రామస్థులను, వేచలం ఉన్నత పాఠశాల పి.డి. ఆర్.తమ్మునాయుడు, ప్రధానోపాధ్యాయులు ఈర్లె గోవిందరావు, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించిన బూడి ముత్యాల నాయుడు రిబ్బన్ కటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవరాపల్లి ఎస్.ఐ. నర్సింహమూర్తి, మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, పదమూడు నియోజకవర్గాల నుండి వచ్చిన పి.డి.లు, పి.ఇ.టి.లు, విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేచలం తల్లిదండ్రుల కమిటి ఛైర్మన్ వేచలపు శ్రీనివాసరావు , పరిషత్ ప్రాథమిక పాఠశాల, తల్లిదండ్రుల కమిటి ఛైర్మన్ సలుమూరి నాయుడు, స్థానికులు నౌడు అప్పారావు మాస్టారు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



**ఎంపిక పోటీలకు 420 క్రీడాకారులు హాజరు**

దేవరాపల్లి : దేవరాపల్లి మండలం వేచలం ఉన్నతపాఠశాల లో జరిగిన జిల్లా స్థాయి వైఎస్సార్ ఎస్ జి ఎఫ్ అండర్ 14 బాలుర, బాలికల వాలీబాల్ పోటీలలో బాలుర విభాగంలో అరుకు నియోజకవర్గం మొదటి స్థానాన్ని, భీమిలి నియోజకవర్గం ద్వితీయ స్థానాన్ని పొందారు.

బాలికల విభాగంలో చోడవరం నియోజకవర్గం మొదటి స్థానాన్ని, ఎలమంచిలి ద్వితీయ స్థానాన్ని పొందారు.ఈ క్రీడా పోటీలకు జిల్లాలోని 15 నియోజకవర్గంలా నుంచి 420 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీల్లో ఎంపికైన బాలర విభాగం నుంచి 14 మంది, బాలికల విభాగం నుంచి 14మంది ని రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లనున్నట్లు హెచ్ ఎం. గోవిందరావు తెలిపారు.

## గురుదేవుల ఆశ్రమం వద్ద ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



నిర్వాహకులను సన్మానిస్తున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండలం పుత్తడిగైరంపేట పంచాయతీ అప్పన్నపాలెం గ్రామంలో...

పాకలపాడు గురుదేవుల ఆశ్రమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బలిఘట్టం, వెంకటరాంపురం, బూసురుకోట, సుబ్బారాయుడపాలెం ఆశ్రమ నిర్వాహకులను అప్పన్నపాలెం ఆశ్రమ పిఠాధిపతి శీరంరెడ్డి కొండలరావు, శీరంరెడ్డి కృష్ణ ఘనంగా సన్మానించారు.

## మద్యం, గుట్కా పట్టివేత



దేవరాపల్లి : మండలంలోని అక్రమ అమ్మకాలు సాగిస్తున్న మద్యం షాపుల పై మంగళవారం పోలీస్ శాఖ సిబ్బంది మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో తామరబ్బా సమ్మె ద గిరి జన గ్రామాలలో మద్యం, గుట్కాలు, నాలుగు వేల రూపాయలు విలువచేసే మద్యం గుట్కాలను పట్టుకున్నట్లు ఎస్ఐ పి. నరసింహ మూర్తి తెలిపారు. ఈ అక్రమ వ్యాపారం చేస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇటువంటి అక్రమ వ్యాపారాలు జరిపితే ఎంతటివారైనా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అప్పారావు, రాము, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తరలిపోతున్న అడవి సంపద

**- ఆగని కలప అక్రమ వ్యాపారం**
**- చోద్యం చూస్తున్న ఫారెస్ట్ అధికారులు**
**- కేసుల కోసం చేతి వృత్తిదారుల పై దాడులు**

దేవరాపల్లి : దేవరాపల్లి- అనంతగిరి మండల పరిధిలోని పలు గ్రామాలలో అక్రమ కలప వ్యాపారం విచ్చలవిడిగా సాగుతోంది దర్జాగా అక్రమ కలప రవాణా జరుగుతున్న ఫారెస్ట్ అధికారులు చోద్యం చూస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత నెల 26న విజయభాను దినపత్రికలో యదేచ్ఛగా అక్రమ కలప రవాణా అనే శీర్షికలో కథనం వెలువడిన విషయం విధితమే. అయిన సంబంధిత అధికారులు, సిబ్బంది లో చలనం లేకపోవడంతో అక్రమ కలప పై వ్యాపారుల కన్ను పడింది ఇక అంతే దోచుకున్నోడికి... దోచుకున్నంత గా అడవి సంపదను కొల్లగొడుతున్నారు. అక్రమ కలప వ్యాపారులతో ఫారెస్ట్ సిబ్బంది కుమ్మక్కై అడవి కంటికి రెప్పలా కాపాడవలసిన కళ్లకు గంతలు కట్టుకొని కాసుల కోసం వెంపుర్లలు ఆడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. దేవరాపల్లి మండలం లోని రైవాడ జలాశయం మీదుగా చింతలపూడి బొడ్డపాడు సమ్మె ద గ్రామాలోనూ అనంతగిరి మండలం లోని జీనబాడు, కివర్ల, తట్టబంధ, కూడియా, పరిసర ప్రాంతాలలో అక్రమ కలప రవాణా జోరుగా సాగుతోంది. ఆయా గ్రామాలలోని అటవీ భూముల్లో గంద్రా, టేకు, తంగిడి, రోజ్వుడ్, తదితర రకాల అటవీ కలప తరలిపోతుంది. తూతూమంత్రంగా కేసులు నమోదు చేయాలనే ఉద్దేశంతో చేతి వృత్తిదారుల పై దాడులు జరిపి బెదిరిస్తున్నారని చేతి వ ృత్తిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ కలప వ్యాపారం అరికట్టి అడవి సంపదను కాపాడాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై ఎఫ్ఆర్వో వివరణ : అక్రమ కలప రవాణా పై చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి బి. రాజు ను వివరణ కోరగా అటవీ కలపను తరలిస్తే సహించేది లేదని అడవి కాపాడవలసిన బాధ్యత మాపై ఉంది ఇప్పటికే పలు ప్రాంతాల్లో అక్రమ కలప స్వాధీనం పరచుకొని వాటిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. తమ సిబ్బంది ఎవరైనా తప్పు చేసినట్లు రుజువైతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



# నాతవరం మండలంలో ఏపిటిఎఫ్ జిల్లా నాయకుల పర్యటన

నాతవరం : ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ జిల్లా, మండల శాఖ బాధ్యతలు మంగళవారం నాతవరం మండలంలో వివిధ ఉన్నత పాఠశాలలను సందర్శిం చారు. నాతవరం జెడ్పీహెచ్ఎస్, గునుపూడి జెడ్పీ హెచ్ఎస్, తాండవ ప్రభుత్వ హై స్కూల్, మన్యపురట్ల జెడ్పీ హెచ్ఎస్, ఎంబి.పట్నం జెడ్పీహెచ్ఎస్, డి.యర్రవరం ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏపిటిఎఫ్ అధ్యక్షులు తమరాన త్రినాథ్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేస్తానని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ నేటికి రద్దు చేయడం జరగలేదన్నారు. కాలయాపన చేయకుండా తక్షణం సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బదిలీలు వెంటనే చేపట్టాలని కోరారు. అమ్మఒడి పథకం ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వర్తింపజేయాలన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని, అటువంటి పోరాటాలు చరిత్ర గల ఏపిటిఎఫ్‌లో ఉపాధ్యాయులు అందరూ సభ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో జిల్లా కార్యదర్శి ఆర్.ప్రకాశరావు, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.వరహాలదొర, జిల్లా నాయకులు కూండ్రపు సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు ఎస్‌విఎస్.నారాయణ, మండలశాఖ అధ్యక్షులు అప్పన్నబాబు, మండలశాఖ ప్రధాన కార్యదర్శి జగన్ తదితరులు పాల్గొన్నారు.



# దక్షిణ బారత అంతర్ విశ్వవిద్యాలయం

## క్రికెట్ పోటీలకు ఎంపిక




భీమునిపట్నం: భీమిలి మండలం దాకమర్రి లో ఉన్న రఘు కాలేజ్ లో జే ఎన్ టి యు కె విశ్వవిద్యాలయం క్రికెట్ జట్టు ఎంపికకు ఈ నెల 2,3,4 తేదీలలో క్రికెట్ పోటీలు నిర్వహించారు.ఈ ఎంపికకు జే ఎన్ టి యు కె పరిదిలో గల ఎనిమిది జిల్లాలోగల వివిధ కళాశాల నుంచి సుమారు 218 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 16 మందిని ఎంపిక చేశారు.

ఎంపికైన జట్టు ఈనెల 28 నుండి మైసూరులో జరిగే దక్షిణ బారత అంతర్ విశ్వవిద్యాలయం పోటిలో పాల్గొంటుందని, ఈ ఎంపికలు రఘు విద్యాసంస్థ ల విద్యాసంస్థల అధిపతి రఘు కలిదిండి, జే ఎన్ టి యు కె యూనివర్సిటి విభాగాదిపతి డాక్టర్ శ్యామ్ కుమార్,ఆద్వర్యంలో జరిగాయి.ఎంపికైనా జట్టు కు ఈనెల 18 నుండి రఘు ఇంజినీరింగ్ కాలేజ్ లో కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తామని ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో రఘు ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కామేశ్వరరావు,అబ్జర్వలుగా వివిద కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఈనెల 10 వ్యాసరచన, వక్తృత్వం, చిత్ర లేఖనం పోటీలు

భీమునిపట్నం: ఈనెల 11 అబుల్ కలామ్ అజాద్ 131 వ జయంతి పురస్కరించు కొని స్థానిక ఆదర్స్ హిందీ ప్రేమీమండలి ఆద్వర్యం లో జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వం,పోటీలు తెలుగు హిందీ బాషల లోను అలాగే చిత్ర లేఖనం పోటిలు ఈనెల 10 ఆదివారం నిర్వహిస్తామని ఆదర్స్ హిందీ ప్రేమీమండలి అద్యక్షులు కె ఎస్ ఆర్ కృష్ణారావు తెలిపారు. ఆదివారం ఉదయం తొమ్మిది నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ జరుగుతాయని ఇతర వివరాలకు ఈ ఫోన్ నెం 8985647419 ని సంప్రదించ వచ్చని నిర్వాహుకులు తెలిపారు.

## మీరు నిద్రలేచిన వెంటనే టీ త్రాగుతున్నారా?

మీకు ఉదయం నిద్రలేవగానే టీ తాగడం అలవాటు ఉందా? ఉదయాన్నే టీ తాగడం చాలా మందికి ఒక ఆచారం లాంటిది, ఎందుకంటే చాలామంది తమ రోజును ఒక కప్పు వేడి వేడి టీతో ప్రారంభించడానికే ఇష్టపడతారు. అలాగే, ఉదయం తప్పనిసరిగా టీ తాగేవారు చాలా మంది ఉన్నారు. వారు ఉదయం ఒక కప్పు టీ తాగకుండా ఎటువంటి కార్యకలాపాలు ప్రారంభించరు. 10 ఒకరకంగా చెప్పాలంటే టీలో మరియు బ్లాక్ టీలో యాంటీఆక్సిడెంట్లు లేదా కాటెచిన్స్ వంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇవి టీ త్రాగే వారిలో రోగనిరోధక శక్తిని మరియు జీవక్రియను పెంచడానికి సహాయపడుతాయి. అయితే వీటిలో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ, మీరు ఉదయం ఖాళీ కడుపుతో టీ తాగితే కొన్ని ప్రమాదాలు కూడా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అవి ఆరోగ్యానికి మంచిది కాదు? బెడ్ కాఫీ (ఎ) టీ బెడ్ కాఫీ (ఎ) టీ బెడ్ కాఫీ లేదా టీ ఒకటి కంటే ఎక్కువ మార్గాల్లో మీ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది, ఎందుకంటే ఇందులో కెఫిన్ అంశం అధికంగా ఉంటుంది, ఇది కడుపులో ఆమ్లాలను ప్రేరేపిస్తుంది మరియు మీరు త్రాగినప్పుడు మీ జీర్ణవ్యవస్థను నాశనం చేస్తుంది.

## భీమిలి ఉత్సవాలు సందర్భంగా ఆటల పోటీలు

భీమునిపట్నం: ఈనెల 9,10 తేదిల్లో జరిగే భీమిలి ఉత్సవాలు సందర్భంగా ఈ రోజు అనగా బుదవారం మద్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు భీమిలి గ్రంధాలయం వద్ద మహిళలకు మ్యూజికల్ చైర్, పాస్ ఇన్ ది బాల్స్, కోర్డ్స్ గేమ్స్, కాండిల్ గేమ్స్ మొదలగు పోటీలు మరియు రేపు అనగా 7వ తేదిన న ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారని. ఈ కార్యక్రమం వై ఎస్ ఆర్ సి పి మహిళా నాయకురాలు పాసి స్వర్ణ లత, బొట్ట రాజేశ్వరి ఆద్వర్యంలో జరుగుతాయని ఈ పోటిలలో ఆసక్తి ఉన్న వారు పాల్గొన వచ్చని తెలియజేసారు.

అలాగే అన్ని మండలాలు మరియు మున్సిపాలిటిలో వున్న పాటశాల విద్యార్థిని , విద్యార్థులకు కబడ్డీ, త్రో బాల్, వాలీ బాల్, బాక్సింగ్, మొదలగు ఆటల పోటీలు నిర్వహిస్తారని. ఈ పోటీలు తగరపువలస మరియు భీమిలి మైదానంలో నిర్వహిస్తారని. ఈ ఆటల పోటిల ఫైనల్స్ ఈ నెల 9న జరుగుతాయని నిర్వాహుకులు తెలిపారు.

## అనాద పిల్లలకు రగ్గులు పంపిణి



భీమునిపట్నం: తగరపువలస లో ఉన్న చంద్రకిరణ్ హారిక కుమారుడు భువన్ సాయి పుట్టిన రోజు సందర్భంగా తమ బంధువులు , స్నేహితులు సమూహంగా మన కుటుంబం చారిటబుల్ ట్రస్టు బాలల సంరక్షణ కేంద్రం పిల్లల మధ్య జరుపుకొని భోజనము మరియు స్నాక్స్ చలికాలం ప్రవేశించడం తో పిల్లలకు రగ్గులు అందజేశారు. బంధువులతో ప్రతి వేడుకలు ఇక్కడ జరగడానికి ప్రోత్సహిస్తున్న మన రాజా కి వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## అనంతగిరి, మండలంలోని చిలకల గెడ్డ ఆశ్రమపాఠశాల తణికీ



అనంతగిరి : మండల కేంద్రం చిలకల గడ్డ ఆశ్రమ పాఠశాలను పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి డి,కే ,బాలాజీ, ఆకస్మిక తనిఖీ చేశారు పాఠశాలలో విద్యార్థులతోపాటు ప్రాజెక్ట్ అధికారి ప్రాజెక్ట్ అధికారి భోజనం రుచి చూసి వంటలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థులుతో మాట్లాడారు పలువురు విద్యార్థులు ఇంగ్లీష్ లో మాట్లాడటం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు పాఠశాల తరగతులను పరిశీలించారు ప్రతి తరగతిగదిని పరిశీలించారు ప్రారతీ తరగతి గదికి నాలుగు ఎల్ఈడీ బల్బులు వేయించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల అభివృద్ధికి తగు సూచనలు చేశారు, ఆశ్రమ ప్రధానోపాధ్యాయులు,. వార్డెన్ మండినాగేశ్వరావు, మిగతా ఉపాధ్యాయులు ఉన్నారు, తదుపరి లుంగుపర్తి పిహెచ్ సి ను సందర్శించి మందులు కొరత లేకుండా చూసుకోవాలని సిబ్బంది కి సూచించారు,

### షుగర్ కంట్రోల్:

## మధుమేహగ్రస్తుల కొరకు చేదు లేకుండా కాకరకాయ జ్యూస్ ఎలా తయారు చేయాలి?

ప్రపంచ జనాభాలో ఎక్కువ మంది మధుమేహంతో బాధపడుతున్నారని చాలా మందికి తెలుసు. నేటి జనాభాలో జీవనశైలి మరియు ఇతర కారకాలు మధుమేహంతో బాధపడుతున్నవారికి, ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్‌కు కారణం. యునైటెడ్ స్టేట్స్లో మాత్రమే, 30.3 మిలియన్ల మంది లేదా జనాభాలో 9.4% మందికి 2015 లో డయాబెటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీనిని విశ్లేషించిన వారు అమెరికన్ డయాబెటిస్ ఇన్స్టిట్యూట్. డయాబెటిస్ రకాలు డయాబెటిస్ రకాలు డయాబెటిస్ అంటే శరీర రక్తంలో చక్కెర స్థాయి పెరుగుదల. ఈ పరిస్థితి రెండు విషయాల వల్ల వస్తుంది. టైప్ 1 డయాబెటిస్ - ఈ పరిస్థితి శరీరానికి ఇన్సులిన్ ఉత్పత్తిని సరిగా చేయలేకపోతుంది. టైప్ 2 డయాబెటిస్ - ఇన్సులిన్ ఉత్పత్తికి అనుగుణంగా శరీరం నిరాకరించే పరిస్థితి టైప్ 2 డయాబెటిస్ సాధారణ కారణాలు ఆహారపు అలవాట్లు, వ్యాయామ లోపం, జన్యుపరమైన విషయాలు, ఒత్తిడి మరియు వయస్సు. నిర్ధారణ నిర్ధారణ డయాబెటిస్ నిర్ధారణ తర్వాత మీ మొత్తం జీవితం మారుతుంది. గుండె జబ్బులు, అస్పష్టమైన ద ృష్టి, అధిక రక్తపోటు మరియు అధిక కొలెస్ట్రాల్ వంటివి మధుమేహ సంబంధిత శారీరక సమస్యల ప్రమాదాన్ని నివారించడానికి మీరు జీవనశైలిలో కొన్ని మార్పులు చేయడం మంచిది. ఇన్సులిన్ ఇన్సులిన్ మీరు మధుమేహం టైప్ 1 లేదా టైప్ 2 డయాబెటిస్‌ను ఔషధం లేదా మాత్రలు లేదా ఇన్సులిన్ ఇంజెక్షన్లు వైద్య సలహాతో తీసుకోవచ్చు . సరైన ఆహారం మరియు తగినంత వ్యాయామంతో మధుమేహాన్ని నివారించవచ్చు లేదా నియంత్రి ంచవచ్చు. ఆహారం మరియు నివారణలో ఒక ముఖ్యమైన అంశం డయాబెటిస్. యాంటీడయాబెటిక్ యాంటీడ యాబెటిక్ యాంటీ డయాబెటిక్ లక్షణాలతో కూడిన ఆహార పదార్థం తీసుకోవడం వల్ల పదార్థం మూడు ప్రధాన భాగాలు ఉన్నాయి. అవి పాలీ పెప్టైడ్, విమెంటిన్ మరియు కెరోటిన్. రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో ఇవి ప్రభావవంతంగా ఉంటాయి. ఈ భాగాలు రక్తంలో కణాలు చక్కెర అణువులను మోయడానికి, ఇన్సులిన్ స్రావాన్ని పెంచడానికి, కాలేయం మరియు కండరాలలో గ్లైకోజెన్ సంశ్లేషణను ప్రోత్సహించడానికి మరియు గ్లూకోజ్ శోషణను తగ్గించడానికి శరీరానికి సహాయపడతాయి. పోషకాలు పోషకాలు టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో మితమైన రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తక్కువ స్థాయి ఫ్రక్టోజ్‌తో సంబంధం కలిగి ఉన్నాయని ఎథ్నోఫార్మాకాలజీ జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం వెల్లడించింది. వైద్య నివేదికలో ఆవు పాలు త్రాగడం వల్ల ఎటు వంటి దుష్ప్రభావాలు లేకుండా ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపిస్తుందని 2015 అధ్యయనం సూచించింది. కాకరకాయ జ్యూస్ తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ కాకరకాయ జ్యూస్ తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ తిరిగి 2017 ఒక అధ్యయనంలో కాకరకాయ జ్యూస్ తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ ను నివారించవచ్చు అని ప్రచురించింది. కాకరకాయను ఎలా తినాలి కాకరకాయను ఎలా తినాలి కాకరకాయ చేదు రుచిని కలిగి ఉండటం వల్ల చాలా మంది దాని ప్రయోజనాలను పట్టించుకోరు.

# కార్తీక మాసంలో శివుడిని ఎందుకు పూజిస్తారో తెలుసా..



మన దేశంలో హిందువులకు ప్రతి నెలలో ఏదో పండుగ వస్తూనే ఉంటుంది. కానీ కార్తీక మాసంలో వచ్చేది మాత్రం చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే ఈ మాసంలో అన్ని రోజులూ పర్వదినాలే. హిందువులు అందరూ అత్యంత పవిత్రంగా భావించే ఈనెలలో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ విరాజిల్లుతుంది.

కార్తీక మాసంలో శివుడి ఆరాధన చాలా ముఖ్యమైనది. ఈశ్వరుడికి అత్యంత ప్రీతిపాత్రమైన మాసం ఏదైనా ఉందంటే అది కార్తీక మాసమే అని పురాణాల్లో పేర్కొనబడింది. ప్రతి సంవత్సరం



దీపావళి పండుగ మరుసటి రోజు నుంచి ఈ పవిత్రమైన కార్తీక మాసం ప్రారంభమవుతుంది. ఈ నెలలో భక్తులంతా భోళాశంకరుడిని స్మరిస్తూ ఉంటారు. దీంతో కార్మిక మాసం అంతా ఆధ్యాత్మికత కనిపిస్తుంది.

**కార్తీకానికి సమానంగా ఏ మాసం లేదు..!**

పురాణాలను ఒకసారి పరిశీలిస్తే అత్రి మహర్షి ఆగస్త్యుడికి కార్తీక మాసానికి మించిన మాసం మరొకటి లేదని చెప్పాడట. నెలరోజుల పాటు కార్తీక పురాణాన్ని రోజుకొక అధ్యాయం వంతున చదవటం, వినటం వల్ల ఎంతో మేలు జరుగుతుందని చెబుతారు. పురాణాలలో తొలిసారిగా వశిష్ట మహర్షి జనక మహారాజులకు కార్తీక మాస వైభవాన్ని వివరించిన తీరు కనిపిస్తుంది. జన్మ జన్మల పాపాలను హరించి అనంతమైన పుణ్యఫలాలను ప్రసాదించే మహిమాన్వితమైన కార్తీక మాసంలో నదీ స్నానం, ఉపవాసం, దీపారాధన దీప దానం, సాలగ్రామ పూజ, ఈశ్వరుని పూ, వన భోజన కార్యక్రమాలను ఎక్కువగా జరుపుతారు.

**కోరికలు నెరవేరుస్తాడు..**

కార్తీక మాసంలో భక్తులు అందరూ మహాశివుడి అనుగ్రహం పొందాలంటే తెల్లవారుజామునే తలస్నానం చేసి శివుని ఆలయానికి వెళ్లి ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించాలి. అప్పుడే ఆ భోళాశంకరుడిని కరుణా కటాక్షాలు లభిస్తాయి. ఈ కార్తీక మాసంలో దేశవ్యాప్తంగా శివాలయాలలో రుద్రాభిషేకాలు, రుద్రపూజ, లక్ష బిల్వదళాలతో పూజలు, అమ్మవారికి కుంకుమార్చనలు, అభిషేకాలు విశేషంగా నిర్వహిస్తారు. మహాశివునికి అత్యంత ప్రీతిపాత్రమైన ఈ కార్తీక మాసంలో శివారాధన చేయడం వల్ల కోరిన కోరికలు నెరవేరుస్తాడు.

**కార్తీక దీపానికి చాలా విశిష్టత..**

ఈ కార్తీక మాసంలో దీపం చాలా ప్రత్యేకమైనది. పరమేశ్వరుని అనుగ్రహం పొందడానికి ఈ నెలలోని అన్ని రోజులలో మన ఇంటి ముంగిట సాయంకాలం సమయం దీపాలు వెలిగిస్తే చాలా మంచిది. శివాలయం ప్రాంగణంలో కూడా దీపాలు వెలిగిస్తే వైకుంఠ ప్రాప్తి కలుగుతుంది అని పురాణాలలో పేర్కొనబడింది.

**ఉసిరికాయ వత్తులతో..**

కార్తీక మాసంలో కార్తీక సోమవారాలు అత్యంత పవిత్రమైనవి. సోమవారం, కార్తీకమాసం రెండూ శివునికి ప్రీతికరమైనవే. కాబట్టి కార్తీక సోమవారాలలో సాయంకాలం సమయంలో శివాలయంలో ఉసిరికాయపై వత్తులు పెట్టి దీపం



వెలిగించడం ఎంతో శ్రేయస్కరం. నువ్వుల నూనె, ఆవు నెయ్యి, కొబ్బరి నూనె, నెయ్యి, అవిశనూనె, ఆముదం వంటి వాటితో దీపాలను వెలిగించాలి.

**పౌర్ణమి రోజున దీప దానం..**

కార్తీక పౌర్ణమి చాలా పవిత్రమైనది. ఎందుకంటే కార్తీక మాసంలోని 30 రోజులలో దీపం పెట్టలేని వారు కార్తీక పౌర్ణమి రోజున తప్పకుండా దీపం పెట్టాలి. అలా ఆ రోజు దీపం పెడితే చాలా మంచిది. అంతేకాదు ఈ కార్తీక మాసంలో దీపం దానం చేయడం వల్ల మరింత మంచి జరుగుతుంది.

**ఉసిరి చెట్టు కింద వన భోజనం..**

కార్తీక మాసంలో వన భోజనాన్ని కార్తీక సోమవారం లేదా కార్తీక మాసంలోని ఏదో ఒక రోజు ఉసిరి చెట్టు కింద భోజనం చేయడం మంచిది. ఉసిరి చెట్టు కింద సాలగ్రామాన్ని ఉంచి గంధం, అక్షింతలు, పుష్పాలతో పూజించాలి. అనంతరం పూజారులను సత్కరించి అందరూ కలిసిమెలసి భోజనం చేయాలి. ఈ నియమాలను పాటించడం వల్ల కూడా శివానుగ్రహం కలిగి సర్వపాపాలు నశిస్తాయని నమ్మకం. వన భోజన కార్యక్రమాలను నిర్వహించే వారికి పాపాల నుండి విముక్తి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి.

**తులసి పూజ..**

కార్తీక పౌర్ణమి రోజున తులసి పూజ కూడా చేయాలి. ఆవు నెయ్యితో తడిపిన దారపు వత్తులతో దీపాలు వెలిగించాలి. తులసికోట చుట్టూ పదకొండు ప్రదక్షిణలు చేసి పరమాన్నం



నైవేద్యంగా పెట్టాలి. ఆ తర్వాత 365 వత్తులతో కూడిన హారతి ఇవ్వాలి. నక్షత్రాలు మాయం కాకముందే ఈ పూజ చేస్తే మంచి ఫలితం ఉంటుందని పురాణాలలో పేర్కొనబడింది

**విష్ణు ఆలయంలోనూ దీపారాధన..**

కార్తీక మాసంలో ప్రతిరోజూ ప్రదోష కాలంలో శివాలయానికి వెళ్లాలి. శివుని దర్శనం చేసుకోవాలి. అలాగే విష్ణు ఆలయంలో దీపాన్ని వెలిగించడం చాలా మంచిది. ఇంట్లో కూడా ప్రతిరోజూ సంధ్యాదీపాన్ని వెలిగించాలి. ఈ మాసమంతా కార్తీక పురాణాన్ని రోజుకో అధ్యాయం పారాయణం చేయడం శుభప్రదం.



# గృహ ప్రవేశానికి చాలా ప్రాధాన్యత..



మీరు నవంబర్ నెలలో కొత్త ఇంటిని కొన్నారా? లేదా మీ ఇంటి నిర్మాణాన్ని ఈ నెలలో పూర్తి చేసేశారా? అన్ని పూర్తయ్యాక మంచి ముహుర్తం కోసం ఎదురుచూస్తున్నారా? అయితే గ ృహ ప్రవేశానికి సంబంధించి ఈ నెలలో అనుకూల తేదీలు, పూజా వేళాలు, మరియు హెూమం, వాస్తు శాంతి పూజల వివరాలను తెలుసుకోండి. ఎందుకంటే గృహ ప్రవేశం అంటేనే హిందూ సంప్రదాయం ప్రకారం చాలా ఆచారాలు, ముహుర్తాలు, నక్షత్రాలు, తిథులు మరియు సమయాలను చాలా మంది పాటిస్తారు. కాబట్టి మీరు మీ కొత్త ఇంట్లోకి ప్రవేశించడానికి మీకు అనుకూలమైన తేదీలను ఎంచుకోండి. గృహ ప్రవేశానికి చాలా ప్రాధాన్యత.. గృహ ప్రవేశానికి చాలా ప్రాధాన్యత.. హిందూ సాంప్రదాయం ప్రకారం గృహ ప్రవేశం అనేది చాలా ముఖ్యమైనది. ఒకప్పుడు గృహ ప్రవేశాన్ని రెండు రకాలుగా జరిపేవారు. తొలుత కొత్త పెళ్లికూతురు పుట్టింటి నుండి అత్తారింటిలో అడుగు పెట్టినప్పుడు ఘనంగా జరుపుకునే వేడుక. ఇదంతా ఎందుకు జరుపుకుంటారంటే అత్తారింట్లో అడుగు పెట్టిన కోడలు ఆ ఇంటి భవిష్యత్తుని, వంశం అభివ ృద్ధి, ఇంటి జీవన శైలిలో ఎన్నో రకాల అభివ ృద్ధి పరమైన పనులకు మరియు మార్పులకు దోహదపడుతుంది.

# చిత్రభాను

## నిధి అందాల.. ఫొటో షూట్..



ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ మరోసారి మాయ చేసింది. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే ఈ చిన్నది.. నాచురల్ అందాల్లో మరింత నాచురల్ ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ పిక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.
అడ్డెవరన్నట్లుగా అందాల ప్రదర్శన ఈ ఫొటో షూట్‌లో పచ్చని పంట పొలంలో నిధి అగర్వాల్ అందాలు ఫోకస్ అవుతున్నాయి. దీంతో కెమెరా కళ్లన్నీ నిధి అందాలపైనే పడ్డాయి. క్లీవేజ్



సొగసులతో ఆకట్టుకుంటున్న నిధిని ఇలా చూసి కుర్రాకారు మత్తెక్కిపోతోంది. వెండితెరపై గ్లామర్ వడ్డించడంలో తనను మించిన హీరోయిన్ లేదన్నట్లుగా ఇటీవలే వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమాలో రెచ్చిపోయింది నిధి అగర్వాల్. ప్రమోషన్స్‌లో అయితే మరింతగా 'ఇస్మార్ట్ శంకర్' రిలీజ్ తర్వాత కూడా పబ్లిక్ మీట్స్ అటెండ్ కావడం, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటం కారణంగా భారీ పాపులారిటీ తెచ్చుకుంది ఈ ఇస్మార్ట్ పాప. ఆన్ లైన్ వేదికలపై వేడి పుట్టిస్తూ సెన్సష క్రియేట్ చేస్తోంది. 'మున్నామైఖెల్' అనే హిందీ సినిమాతో సినీ ఇండస్ట్రీకి పరిచయం అయింది నిధి అగర్వాల్. తొలి సినిమాతోనే అందాలు ఆరబోసి ఆకట్టుకుంది. అప్పటి నుంచి మొదలుకొని తన అందాల ఆరబోతకు మరింత పదును పెట్టింది. అక్కినేని అన్నదమ్ములతో రొమాన్స్ ఇక తెలుగులో అయితే వరుసగా అక్కినేని అన్నదమ్ములతో రొమాన్స్ చేసి వావ్ అనిపించింది. అక్కినేని నాగ చైతన్యతో 'సవ్యసాచి'లో, అలాగే అక్కినేని అఖిల్‌తో 'మిస్టర్ మజ్ను' సినిమాలు చేసింది నిధి అగర్వాల్. కానీ చివరగా ఆమెకు పూరీ జగన్నాథ్ డైరెక్షన్‌లో రామ్ హీరోగా వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమా బ్లాక్ బస్టర్ హిట్ తెచ్చిపెట్టింది.
ఈ సినిమాతో కుర్రకారు దిమాక్ ఖరాబ్ చేసింది ఇస్మార్ట్ పిల్ల.
ప్రస్తుతం నిధి.. ఇకపోతే ఈ భామ ప్రస్తుతం హిందీలో ఓ సినిమా చేస్తున్నట్లుగా సమాచారం. అలాగే తమిళ్‌లో జయం రవి సరసన భూమి అనే సినిమాలో నటిస్తోంది నిధి అగర్వాల్.

## వయొలెన్స్ కావాలన్నారుగా..



నాని, సుధీర్‌బాబు కథానాయకులుగా నటిస్తున్న తాజా చిత్రం వి. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకుడు. నివేదా థామస్, అదితిరావు హైదరీ కథానాయికలు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు సమర్పణలో శిరీష్, లక్ష్మణ్, హర్షిత్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఉగాది కానుకగా వచ్చే ఏడాది మార్చి 25న ప్రేక్షకులముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నిర్మాతలు చిత్ర విశేషాలు తెలియజేస్తూ నాని 25వ చిత్రం మా బ్యానర్‌లో రూపొందుతుండటం ఆనందంగా ఉంది. ఇప్పటికే ఎనభైశాతం చిత్రీకరణ పూర్తయింది. రెండు ఫైట్స్, ఓ పాట మాత్రమే బ్యాలెన్స్‌గా ఉంది. ఇందులో నాని పాత్ర చిత్రణ నవ్యపంథాలో ఉంటుంది. పోలీస్, రౌడీ నేపథ్యంలో జరిగే యాక్షన్ డ్రామా ఇది అన్నారు. ఈ సినిమా గురించి నాని ట్విట్టర్‌లో వయొలెన్స్ కావాలన్నారుగా..ఇస్తా...ఉగాదికి సాలిడ్‌గా ఇస్తా అంటూ స్పందించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: పీజీ విందా, సంగీతం: అమిత్‌త్రివేది, ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేష్.

## ప్రేమికుల రోజున..



శర్వానంద్, సమంత జంటగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై ఓ చిత్రం తెరకెక్కుతున్నది. తమిళ చిత్రం 96 ఆధారంగా హృద్యమైన ప్రేమకథతో రూపొందుతున్న ఈ చిత్రాన్ని ప్రేమికుల రోజు సందర్భంగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదలచేయబోతున్నట్లు తెలిసింది. విజయ్ సేతుపతి, త్రిష జంటగా తమిళంలో రూపొందిన 96 చిత్రం కమర్షియల్‌గా పెద్ద విజయాన్ని సాధించింది. కాలప్రవాహంలో విడిపోయిన ఓ జంట కొన్నేళ్ల తర్వాత కలుసుకొని తమ ప్రేమ జ్ఞాపకాల్ని ఎలా పునశ్చరణ చేసుకున్నారనే కథాంశంతో భావోద్వేగభరిత ప్రేమకథగా ఈ సినిమా తెరకెక్కింది. మాతృకకు దర్శకత్వం వహించిన ప్రేమ్‌కుమార్ తెలుగు రీమేక్‌కు నిర్దేశక బాధ్యతల్ని చేపట్టారు. 1996, 2019 సంవత్సరాల్లో ఈ కథ జరుగుతుంది. తెలుగు నేటివిటీకి అనుగుణంగా స్క్రిప్ట్‌లో మార్పులు చేశారు. త్రిష పోషించిన జాను పాత్రలో సమంత కనిపిస్తున్నది. సినిమా చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాల్ని జరుపుతున్నారు. త్వరలోనే తెలుగు వెర్షన్‌కు సంబంధించిన టైటిల్‌ను ప్రకటించే ఆలోచనలో చిత్రబృందం ఉన్నట్లు సమాచారం. దిల్‌రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## అనుబంధాల పండగ



సాయితేజ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ప్రతిరోజు పండగే. మారుతి దర్శకుడు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్నారు. రాశీఖన్నా కథానాయిక. డిసెంబర్ 20న ప్రేక్షకులముందుకురానుంది.
ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన కీలక సన్నివేశాలను అమెరికాలో చిత్రీకరించారు. జీవితం చరమాంకంలో ఉన్నప్పుడు నిరాశలో మునిగిపోకుండా మరణాన్ని కూడా ఓ ఉత్సవంలా జరుపుకోవాలనే ఇతివృత్తంతో ఈ సినిమాను తెరకెక్కించాం. చక్కటి మానవీయ అంశాలున్న కథాంశమిది. కుటుంబ అనుబంధాలతో పాటు వినోదానికి పెద్దపీట వేశాం. మారుతి గత చిత్రాలకంటే డబుల్ వినోదం కలబోతగా సాగుతుంది. సాయితేజ్, రాశీఖన్నా కెమిస్ట్రీ అందరిని అలరిస్తుంది.
కథానుగుణంగా చక్కటి పాటలు కుదిరాయి. ఈ సినిమా టైటిల్ సాంగ్‌కు మంచి స్పందన లభిస్తున్నది. తమన్ సంగీతం, కె.కె. సాహిత్యం ఆకట్టుకుంటున్నది. విలువలు, వినోదాల మేళవింపుతో అన్ని వర్గాలను మెప్పించే చిత్రమిది అని చిత్రబృందం తెలిపింది.
సత్యరాజ్, విజయకుమార్, రావు రమేష్, మురళీశర్మ, అజయ్, ప్రవీణ్, శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: జయకుమార్, సహనిర్మాత: ఎస్‌కేఎన్, రచన-దర్శకత్వం: మారుతి.


## మంచితనం ఉంటే చాలు!



సాయిపల్లవిని చూస్తే మన పక్కింటి అమ్మాయిలా అనిపిస్తుంది. కథానాయిక తాలూకు కృత్రిమ హంగులకు అతీతంగా సహజసౌందర్యంతో దర్శనమిస్తుంది. జీవితం తాలూకు వివిధ దృక్కోణాలపై ఆమెకున్న జ్ఞానం అబ్బురపరుస్తుంది. తాజాగా వి ది ఉమన్ అనే కార్యక్రమంలో పాల్గొన్న సాయిపల్లవి అందం, శారీరక ఆకృతి గురించి సమాజంలో ఉన్న ఆపోహలపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. సినీరంగంలోకి వచ్చే ముందు అభద్రతాభావంతో సతమతమయ్యాను. నాయికగా నన్ను స్వీకరిస్తారో లేదో అనే సంశయం ఉండేది. ఎందుకంటే చిన్నతనం నుంచి వెండితెర కథానాయికలంటే తీరైన శరీరాకృతి, ఇట్టే ఆకర్షించే అందచందాలు అనే భావనలో పెరిగాం. అందుకే నాయికగా ప్రేమమ్‌లో తొలి అవకాశం వచ్చినప్పుడు ఒత్తిడికి గురయ్యాను. సినిమా విడుదలయ్యాక నా గురించి ప్రేక్షకులు ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలని సోషల్‌మీడియాలో స్పందన చూశాను. ఎలాంటి విమర్శలు లేకుండా నన్ను నన్నుగా స్వీకరించడం ఆనందంగా అనిపించింది. మనం మనలాగే ఉండాలి.

ఎవరికోసమో కొత్త హంగుల కోసం తాపత్రయ పడటం వృథా. మంచితనంతో ఉంటూ ఇతరుల్లో మంచిని గ్రహిస్తే చాలు. అన్నింటికంటే మహిళలకు ఆత్మాభిమానం ముఖ్యమనే విషయాన్ని గుర్తుంచుకోవాలి అని చెప్పింది.

## రాణి పార్వతీబాయి



బాలీవుడ్‌లో ఈ ఏడాది కృతిసనన్ హవా కొనసాగుతున్నది. ఇప్పటికే నాలుగు చిత్రాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఆమె తాజా చిత్రం పానిపట్‌తో మరోమారు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. 18వ శతాబ్దంలో అఫ్ఘాన్, మరాఠాలకు మధ్య జరిగిన మూడో పానిపట్ యుద్ధం ఆధారంగా చారిత్రక కథాంశంతో పానిపట్ చిత్రం తెరకెక్కుతున్నది. అశుతోష్‌గోవారికర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అర్జున్‌కపూర్, సంజయ్‌దత్ కీలక పాత్రల్ని పోషిస్తున్నారు. ఈ సినిమాలో మరాఠా రాణి పార్వతిబాయిగా కృతిసనన్ కనిపించనున్నది. ఆమె ఫస్ట్‌లుక్‌ను హీరో అర్జున్‌కపూర్ ట్విట్టర్ ద్వారా సోమవారం విడుదలచేశారు. ఇందులో ముక్కుపుడక, బంగారు ఆభరణాలు ధరించి రాచరికపు వస్త్రధారణలో వినూత్నమైన లుక్‌తో అభిమానులను ఆకట్టుకుంటున్నది కృతిసనన్. నిజమైన రాణికి కిరీటం అవసరం లేదు అనే వ్యాఖ్యను జోడించారు. కృతిసనన్‌తో పాటు అర్జున్‌కపూర్, సంజయదత్ ఫస్ట్‌లుక్ పోస్టర్స్‌ను చిత్రబృందం విడుదలచేసింది. డిసెంబర్ 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానున్నది.

## సేతుపతి యాక్షన్...



విజయ్ సేతుపతి, రాశీఖన్నా జంటగా విజయ ప్రొడక్షన్స్ సంస్థ తమిళంలో నిర్మిస్తున్న చిత్రం సంగతమిళ్ తెలుగులో విజయసేతుపతి పేరుతో విడుదలకానుంది. రెండు భాషల్లో ఈ నెల 15న విడుదల చేయబోతున్నారు. హర్షిత మూవీస్ పతాకంపై రావూరి వి శ్రీనివాస్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ యాక్షన్ అంశాలున్న చిత్రమిది. విజయ్‌సేతుపతి పాత్ర చిత్రణ భిన్న పార్శ్వాల్లో సాగుతుంది. పోరాటఘట్టాలు రొమాంచితంగా సాగుతాయి. తెలుగు ప్రేక్షకుల్ని అలరించే అన్ని అంశాలుంటాయి అని చెప్పారు. నివేథా పేతురాజ్, నాజర్, అశుతోష్‌రాణా, రవికిషన్‌శుక్లా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఆర్.వేల్‌రాజ్, సంగీతం: వివేక్-మెర్విన్, సంభాషణలు: మల్లూరి వెంకట్, దర్శకత్వం: విజయచందర్.

# మారని ఆట.. మళ్లీ తొలి రౌండ్‌లోనే..



పుజౌ(చైనా): భారత స్టార్ షట్లర్, ప్రపంచ ఛాంపియన్ పీవీ సింధుకు షాక్. తన సుదీర్ఘ బ్యాడ్మింటన్ కెరీర్‌లో ఎంతో మంది స్టార్ క్రీడాకారిణులను మట్టికరిపించిన తెలుగమ్మాయి తన కన్నా తక్కువ ర్యాంకు ప్లేయర్ చేతిలో ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. పేలవ ఆటతీరుతో మరో ప్రతిష్టాత్మక టోర్నీలో పతకం లేకుండానే ఇంటిముఖం పట్టింది. చైనా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో మెరుగైన ప్రదర్శన చేస్తుందని భావించిన అభిమానులకు నిరాశే ఎదురైంది.

మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో ఆరో సీడ్ సింధు 13-21, 21-18, 19-21తో పాయ్ యు(చైనీస్ తైపీ) చేతిలో ఓటమిచవిచూసింది.

చైనా, కొరియా, డెన్మార్క్ టోర్నీల్లో తొలి పోరులోనే నిష్క్రమించిన వరల్డ్ ఆరో ర్యాంకు సింధు 74 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన తొలి పోరులో ప్రత్యర్థి ముందు తేలిపోయింది. అంతర్జాతీయ టోర్నీల్లో అంతగా అనుభవంలేని పాయ్ యు విజయం కోసం అద్భుతంగా పోరాడింది.

తన ముందు కఠిన ప్రత్యర్థి సింధు ఉన్నప్పటికీ గట్టిపోటీనిచ్చింది. తొలి సెట్‌ను సులువుగా కైవసం చేసుకున్న పాయ్‌కు రెండో సెట్‌లో ఎదురుదెబ్బ తగిలింది. మధ్యలో పుంజుకున్న సింధు 21-18తో సెట్‌ను గెలిచి రేసులోకి వచ్చింది.

ఐతే నిర్ణయాత్మక మూడో సెట్‌ను కసితో ఆడిన పాయ్.. సింధుపై ఆధిపత్యం ప్రదర్శించి సెట్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకుంది.

సింధు ఇప్పటికే గత మూడు టోర్నీలు చైనా(బీడబ్ల్యూఎఫ్ సూపర్ 1000), కొరియా, డెన్మార్క్ ఓపెన్లలో మొదటి రౌండ్లలోనే వెనుదిరిగిన విషయం తెలిసిందే. ఫ్రెంచ్ ఓపెన్‌లో కొంచెం మెరుగైన ప్రదర్శన చేసింది. గత ఆగస్టులో వరల్డ్ ఛాంపియన్‌షిప్ టైటిల్ నెగ్గిన విషయం తెలిసిందే.

# యువతకు నైపుణ్యంపై శిక్షణా కార్యక్రమాలు



అమరావతి: ప్రతి జిల్లాలో యువత నైపుణ్యంపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని పర్యాటక, యువజన సర్వీసుల శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. యువతలో దేశభక్తి, సంస్కృతిని పెంపొందించే అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

మంగళవారం యువజన సర్వీసుల శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి పలు అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రంగాల్లో యువతకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్దిలో యువత భాగం కావాలని మంత్రి అవంతి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఇది రాచరిక జమానా కాదు

## - ఎల్వీని బదిలీ ఘోరం.. - కేంద్రం అన్నీ గమనిస్తోంది బీజేపీ ఎంపీ సుజనా చౌదరి



ఢిల్లీ: ఇది రాచరిక జమానా కాదు.. ప్రజాస్వామ్య ప్రభుత్వం ఇలా చేయడం సరికాదు. ఆంధ్రప్రదేశ్ సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యంను బదిలీ చేసిన విధానం ఘోరంగా ఉందని బీజేపీ ఎంపీ సుజనా చౌదరి వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఏపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీలో అయోమయ, అంధకార పాలన సాగుతోందన్నారు. రాజ్యాంగ సంక్షోభం దిశగా ఏపీ ప్రభుత్వం నడుస్తోందని ఆయన చెప్పుకొచ్చారు. ఐదు నెలలుగా అధికారులకు పోస్టింగ్‌లు ఇవ్వకుండా హోల్డ్‌లో ఉంచారు. సామాజికవర్గాలుగా సమాజాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రం అన్నీ గమనిస్తోంది.. కళ్లు మూసుకుని లేదు. ఇసుక ద్వారా కేవలం రూ.300కోట్ల వరకే ఆదాయం, అంతకు మించి రాదు. ఇసుక కొరత, వరదల నిర్వహణలో వైసీపీ ప్రభుత్వం విఫలమైంది అని సుజనా విమర్శలు గుప్పించారు.

# కామెంటరీ బాక్స్‌లో ధోనీ!

కోల్‌కతా: టీమిండియాత తన తొలి డే అండ్ నైట్ టెస్టుకు సిద్ధమైన తరుణంలో అందుకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బీసీసీఐ) సన్నాహాలు చేస్తోంది. నవంబర్ 22వ తేదీ నుంచి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగనున్న డే అండ్ నైట్ టెస్టుకు భారత మాజీ టెస్టు కెప్టెన్లను ఆహ్వానించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. భారత క్రికెట్ జట్టు టెస్టు చరిత్రలో డే అండ్ నైట్ టెస్టు ఆడటం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో భారత జట్టుకు సేవలందించిన టెస్టు కెప్టెన్లను అందరినీ ఆహ్వానించి వారి యొక్క అనుభవాలను పంచుకోనుంది. ఇందుకు బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ- బ్రాడ్ కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ యాజమాన్యాలు సంయుక్తంగా భారత మాజీ కెప్టెన్లకు ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మరొకవైపు 2001లో ఆసీస్‌పై కోల్‌కతా వేదికగా జరిగిన మ్యాచ్‌లో చిరస్మరణీయమైన విజయాన్ని అందించిన వీవీఎస్ లక్ష్మణ్, రాహుల్ ద్రవిడ్‌లతో పాటు ఆ గెలుపులో భాగస్వామ్యం అయిన వారికి కూడా ప్రత్యేక ఆహ్వానాలు పంపనున్నారు. ఇక భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని కామెంటేటర్ అవతారం ఎత్తే అవకాశం కనబడుతోంది. ధోని చేత కామెంటరీ చెప్పించే ఏర్పాట్లను బీసీసీఐ పరిశీలిస్తోంది. దీనికి స్టార్ స్పోర్ట్స్ అంగీకారం తెలిపితే ధోనిని కామెంటరీ బాక్స్‌లో చూసే అవకాశం వీక్షకులకు దక్కుతుంది. 2019 వరల్డ్‌కప్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఓటమి పాలైన తర్వాత ధోని ఏ మ్యాచ్‌లోనూ ఆడలేదు. ఒకవేళ ధోని వ్యాఖ్యాతగా వస్తే మరొకసారి అతని అభిమానులు ఖుషీ అవుతారు. ఇక ఆడియో కామెంటరీ ఏర్పాట్లకు కూడా స్టార్ యాజమాన్యం సిద్ధమవుతోంది.

# కేంద్రం నుంచి నిధులు రాబట్టలేకపోయింది

## ముఠా రాజకీయాలతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నారు

## ఇది వైకాపా వైఫల్యమే

## టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



అమరావతి: కేంద్రం నుంచి నిధులు రాబట్టుకోలేక సంపద సృంష్టించలేక వైసీపీ అన్ని రకాలుగా విఫలమైందని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. పులివెందుల పంచాయితీ అంటే ఏంటో అధికారులకు ఇప్పుడు అర్థమైందని, ముఠా రాజకీయాలతో రాష్ట్రాన్ని అతలా కుతలం చేస్తున్నారని ఆయన విరుచుకుపడ్డారు. ధర్మాడి సత్యానికి ఉన్న శ్రద్ధలో ఒక్కశాతం వైసీపీ నేతల్లో ఉంటే 4 రోజుల్లో బోటు బయటికి వచ్చేదని అన్నారు. పేదవారు సంతోషంగా ఉండటం వైసీపీకి ఇష్టంలేదని, ఉపాధి హామీ బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకరమని చంద్రబాబు అన్నారు.

మీడియా స్వేచ్ఛను హరించే జీవో 2430ని రద్దు చేయాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. జీవోను రద్దు చేసే వరకు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. దీని కోసం అవసరమైతే దేశస్థాయిలో కూడా పోరాటం చేయడానికి సిద్ధమని స్పష్టం చేశారు. పత్రికా స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ లేదని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# జైలులో ఉన్న శశికళకు మరో షాక్ !



చెన్నై: తమిళనాడు మాజీ సీఎం, దివంగత జయలలిత అక్రమాస్తుల కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న అన్నాడీఎంకే నేత శశికళకు మరో షాక్ తగిలింది. తాజాగా.. ఆమెకు చెందిన 1,600 కోట్ల రూపాయల ఆస్తులను బినామీ ఆస్తుల నిషేధ చట్టం కింద ఐటీ అధికారులు జప్తు చేశారు. పెద్ద నోట్ల రద్దు నేపథ్యంలో పెద్ద నోట్ల సొమ్ముతో శశికళ కుటుంబ సభ్యులు చెన్నై, పుదుచ్చేరి, కోయంబత్తూరులో తొమ్మిది రకాల ఆస్తులను కూడబెట్టారన్న సమాచారంతో ఐటీ శాఖ దాడులు చేసినట్లు తెలిసింది. శశికళ శిక్ష అనుభవిస్తున్న పరప్పన అగ్రహార జైలు అధికారులకు కూడా ఈ జప్తుకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు పంపారు.

జయలలిత అక్రమాస్తుల కేసులో శశికళ 2017 నుంచి జైలు శిక్ష అనుభవిస్తున్నారు.

ఆపరేషన్ క్లీన్ మనీలో భాగంగా చెన్నై, కోయంబత్తూర్, పుదుచ్చేరితో పాటు 37 ప్రాంతాల్లో శశికళ ఆస్తులపై రెండేళ్ల క్రితం ఐటీ అధికారులు సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. శశికళ ఇంట్లో పని చేసే సిబ్బంది పేర్లపై, కారు డ్రైవర్లు, అసిస్టెంట్ల పేర్లపై బినామీ ఆస్తులు కూడబెట్టినట్లు అధికారులు తేల్చారు.

తాజాగా జప్తు చేసిన ఆస్తుల్లో పెరంబూర్‌లోని ఓ మాల్, ఓ రిసార్ట్, కోయంబత్తూర్‌లో ఉన్న ఓ పేపర్ మిల్, చెన్నైలో గంగ ఫౌండేషన్ పేరుతో ఉన్న స్పెక్ట్రమ్ మాల్, పుదుచ్చేరిలో శ్రీలక్ష్మి జువెలరీ పేరుతో ఉన్న ఓ రిసార్ట్ ఉన్నట్లు తెలిసింది.

# గమ్యం కన్నా ప్రయాణమే ముఖ్యం : కోహ్లి



న్యూఢిల్లీ : ఎవరి వాట్సప్ స్టేటస్‌లు చూసినా.. ఫేస్‌బుక్, ఇన్‌స్టా పేజీలు చూసినా ఒక్కటే కనిపిస్తోంది హ్యాపీ బర్త్‌డే కింగ్ కోహ్లి. టీమిండియా సారథి విరాట్ కోహ్లి మంగళవారం 31వ జన్మదిన వేడుకులు జరపుకుంటున్నాడు. ఈ సందర్భంగా యావత్ క్రీడా ప్రపంచం కోహ్లికి బర్త్‌డే విషెస్ చెబుతోంది. అంతేకాకుండా ఇప్పటివరకు అతడు సాధించిన రికార్డులను నెమరువేసుకుంటూ.. భవిష్యత్‌లో టీమిండియాకు మరిన్ని విజయాలను అందించాలని కోరుకుంటున్నారు. అయితే కోహ్లి తన బర్త్‌డే సందర్భంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఓ లేఖ తెగ వైరల్ అవుతోంది. నా క్రికెట్ ప్రయాణం, జీవితంలో నేర్చుకున్న ఎన్నో పాఠాల గురించి పదిహేనేళ్ల కోహ్లికి వివరిస్తున్నా. మంచిగా రాయడానికి ప్రయత్నించా. చదివి చెప్పండి ఏలా ఉందో అంటూ కోహ్లి పేర్కొన్నాడు. హాయ్ చీకు(విరాట్ కోహ్లి ముద్దు పేరు), మొదటగా నీకు జన్మదిన శుభాకాంక్షలు. భవిష్యత్‌పై నీకు అనేక సందేహాలు ఉన్నాయన్న విషయం నాకు తెలుసు. కానీ నీ ప్రశ్నలన్నింటికి సమాధానాలు చెప్పలేను. ఎందుకంటే ఏ నిమిషంలో ఏం జరుగుతుందో చెప్పలేము. ప్రతీ సర్‌ప్రైజ్‌ను ఆస్వాదించు, ఓటమి నుంచి పాఠాలు నేర్చుకో. అయితే ఈ రోజు నేను చెప్పినవి నమ్మలేకపోవచ్చు. అయితే గమ్యం కన్నా ప్రయాణమే ముఖ్యం అనే విషయాన్ని గుర్తుపెట్టుకో. వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో. ఓటమి ఎదురైతే కుంగిపోకు.. ముందుకు సాగడం మర్చిపోకు.. గెలుపు సాధించేవరకు మళ్లీ మళ్లీ ప్రయత్నించు. నీ కోసం చాలా పెద్ద జీవితం వేచి చూస్తోంది. ప్రతీ ఒక్కరి జీవితంలో అభిమానించే వాళ్లు ఎంతమంది ఉంటారో విమర్శించే వాళ్లు అంతే ఉంటారు. నీ జీవితంలో కూడా అంతే. అభిమానించే వాళ్లు ఉంటారు. తిట్టే వాళ్లు ఉంటారు. అయితే ఎప్పటికీ నీ ఆత్మస్థైర్యాన్ని మాత్రం కోల్పోకు. ఈ రోజు మీ నాన్న ఇవ్వలేని షుస్ గురించి ఆలోచిస్తున్నావని తెలుసు. అయితే ఈ ఉదయం నీకిచ్చిన కౌగిలింత ముందు అవేమీ పనికిరావు. కొన్ని సందర్భాల్లో మీ నాన్న నీ పట్ల కఠినంగా ఉండొచ్చు. అది నీ మంచి కోసమే అని గమనించు. తల్లిదండ్రులు మనల్ని కొన్ని సార్లు అర్థం చేసుకోరని అనిపిస్తుండొచ్చు. కానీ అందరికంటే మన కుటుంబ సభ్యులే మనల్ని ఎక్కువగా ఇష్టపడతారు. నువ్వు కూడా వాళ్లని అలాగే ప్రేమించు. వీలైనంత ఎక్కువ సమయం వారితో గడుపు. మీ నాన్నని ప్రేమిస్తున్నాననే విషయాన్ని ప్రతిరోజు చెబుతుండు. చివరగా నీకు నచ్చిన, నిర్దేశించుకున్న లక్ష్యాల కోసం నిరంతరం శ్రమించు. దయా గుణంతో ఉండు. కలలు మన జీవితాల్ని ఎలా మారుస్తాయో ప్రపంచానికి చాటి చెప్పుఅంటూ కోహ్లి లేఖలో పేర్కొన్నాడు. ఇక కోహ్లి రాసిన భావోద్వేగ లేఖకు నెటిజన్లు మంత్ర ముగ్ధులవుతున్నారు. ఆటతోనే కాదు మాటలతోనూ తమ మనసులను దోచుకున్నావని కామెంట్ చేస్తున్నారు. ఇక కోహ్లి బర్త్‌డే సందర్భంగా అతడికి ఐసీసీతో పాటు బీసీసీఐ స్పెషల్ విషెస్ తెలిపాయి. అంతేకాకుండా ప్రస్తుత, మాజీ ఆటగాళ్లు కోహ్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ.. భవిష్యత్‌లో మరిన్ని రికార్డులను సాధించాలిన ఆకాంక్షిస్తున్నారు. కాగా బర్త్‌డే సెలబ్రేషన్స్ జరుపుకోవడానికి తన సతీమణి అనుష్క శర్మతో కలిసి విదేశాలకు పయనమైన విషయం తెలిసిందే.

# రెవెన్యూకు సంబంధించిన మార్గదర్శకాల విధివిధానాలు రూపొందించండి



పెద్దాపురంః రెవెన్యూకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి తహసీల్దార్లు రెవెన్యూ అంశాలను చేపట్టాలని ఆర్డీఓ ఎస్.మల్లిబాబు తెలిపారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయి తహశీల్దార్లతో ఆర్డీవో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవరత్నాల పథకాలకు సంబంధించి రెవెన్యూ అంశాల పరంగా జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి విధివిధానాలు నిర్వహించాలని ఆర్డీవో తహసీల్దార్లను ఆదేశించారు. డివిజన్ లో ఆర్వోఎస్‌ఆర్ కు సంబంధించిన షెడ్యూల్ పై తహసీల్దార్ లకు తగు సూచనలిచ్చారు.రెవెన్యూకు సంబంధించిన నవరత్నాలు పథకాల క్రింద ఉన్న అంశాల ఫార్మేట్ 1, 2, 3పై నివేదికను త్వరితగతిన పూర్తి చేసి ఆర్డీవో కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. డివిజన్లలోని భూమి స్వచ్ఛీ కరణకు సంబంధించిన అంశాలపై చర్చిస్తూ ఈ ప్రక్రియకు సంబంధించి అంశాలను తహశీల్దార్లు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను మండలాల వారీగా సమీక్షించారు.

# హైదరాబాద్ దేశ రెండో రాజధాని కావొచ్చు


## మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు



హైదరాబాద్ : ఒకానొక సందర్భంలో హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేస్తారనే ఊహాగానాలు కొంతకాలం పాటు చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే. అయితే అలాంటి ప్రతిపాదలేవి కేంద్రం దగ్గర లేవని కేంద్ర మంత్రులు వివరణ ఇవ్వడంతో ఆ పుకార్లకు తెరపడింది. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో అక్కడి ప్రజలు ఊపిరి తీసుకోవడానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు రావొద్దని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. కాలుష్య తీవ్ర ద ృష్ట్యా ఢిల్లీ ప్రభుత్వం పాఠశాలలకు కూడా సెలవు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్, బీజేపీ సీనియర్ నేత సీహెచ్ విద్యాసాగర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయిని దాటిపోవడంతో అక్కడ నెలకొన్న పరిస్థితులను చూస్తుంటే భారతరత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరుకున్నట్టుగా హైదరాబాద్ దేశానికి రెండో రాజధాని అవుతుందేమోనని వ్యాఖ్యానించారు. తెలుగు వర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ సీనియర్ నేత, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. డా. శ్రీధర్ రెడ్డి రచించిన 'శ్రీధర్ కవితా ప్రస్థానం' అనే కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమంలో విద్యాసాగర్ రావు ప్రసంగిస్తూ ఈ విధంగా స్పందించారు. గతంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా పని చేసిన విద్యాసాగర్ రావు ఈ రకమైన కీలక వ్యాఖ్యలు చేయడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# నేవీ మారథాన్ టి-షర్టు ఆవిష్కరణ




విశాఖపట్నం : సిటీ ఆఫ్ డెస్టిని - విశాఖపట్నంలో 6వ సారి వైజాగ్ నేవీ మారథాన్ 17 నవంబర్ 2019 ఆదివారం నిర్వహించుటకు నిర్వాహకులు నూతన పంథాలో పర్యావరణ పరిరక్షణ దిశగా సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఉత్పన్న మయ్యే కార్బన్ జాడలు తగ్గించుటకు తగ్గించు - పునః వాడకం - పునర్వినియోగం నినాదంతో వైజాగ్ నేవీ మారథాన్ స్నేహ పూరితమైన పర్యావరణంలో నిర్వహించనున్నారు. అత్యంత విలువైన బీచ్ రోడ్డు నకు ఎలాటి హాని జరగకుండా జాగ్రత్త వహిస్తారు. నేవీ మారథాన్ సందర్భంగా ఫినిషర్స్ మెడల్ (పతకం ) నౌకల యొక్క స్టీరింగ్ వీల్ ప్రేరణతో ప్రత్యకంగా రూపొందించారు మరియు రేస్ (మారథాన్ ) టి-షర్టులు విశాఖపట్నం వద్ద (5 నవంబర్ 2019) ఆవిష్కరించారు. మారథాన్ కొరకు రిజిస్ట్రేషన్స్ 10 నవంబర్ 2019 వరకు ఆన్ లైన్ www.vizag-navymarathon.com నందు లేదా ఫ్రెష్ ఛాయిస్ వారి విశాఖపట్నం మరియు విజయనగరం లోని అవుట్ లెట్స్ నందు చేసుకోవచ్చును.

వైజాగ్ నేవీ మారథాన్ ఆరవ ఎడిషన్ , తూర్పు నౌకా దళం (ENC) వారు ఆంధ్రప్రదేశ్ పర్యాటక మంత్రిత్వ శాఖ వారితో కలసి నిర్వహిస్తున్నారు. ఈ మారథాన్ ను కరేజ్ రన్ (ఫుల్ మారథాన్ ), డెస్టిని రన్ (హాఫ్ మారథాన్ ), ఫ్రెండ్‌షిప్ రన్ (10 కి.మీ) మరియు రన్ ఫర్ ఫన్ (5 కి.మీ) పేర్లతో నాలుగు క్యాటగిరులలో నిర్వహించనున్నారు. వివిధ జాతీయులు మరియు దేశంలోని వేర్వేరు రాష్ట్రాల నుండి 18,000 మందికి పైగా రన్నర్స్ పాల్గొంటారని నిర్వాహకులు ఆశిస్తున్నారు. ఈ మారథాన్‌ను అసోసియేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ మారథాన్ అండ్ డిస్ట్రిక్ట్స్ రన్నింగ్ వారు సర్టిపై చేసిన స్పోర్ట్స్ ఏరినా వారిచే స్వయంగా చేయబడుతుంది. మరియు ఈ వైజాగ్ నేవీ మారథాన్‌ను వరల్డ్ మేనేజర్ మారథాన్స్ కొరకు అర్హులైన రేస్‌గా చేస్తుంది. అన్ని పరుగులు బీచ్ రోడ్డులోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ వద్ద ప్రారంభమై మరియు అక్కడే ముగుస్తుంది

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com